తీన్మార్
తెలుగు దినపత్రిక

# తీన్మార్ న్యూస్....... ఎఫెక్ట్

- సర్కార్ బడుల్లో కరువైన మరుగుదొడ్ల కథనం
- తీన్మార్ న్యూస్ కథనానికి స్పందించిన జిల్లా విద్యాధికారి
- పాఠశాలను పరిశీలిస్తున్న డిఈవో నారాయణ రెడ్డి






### కథనానికి స్పందించిన భువనగిరి జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి

రామన్నపేట, ఫిబ్రవరి 23(తీన్మార్ మల్లన్న న్యూస్): మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు రకాల సమస్యలు, సరైన వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల విషయంలో శుక్రవారం ప్రచురించిన కథనానికి భువనగిరి జిల్లా విద్యాధికారి నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు స్వయంగా అడిగి తెలుసుకుని, ఉన్న సమస్యల పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని, రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో



ప్రహరీ గోడ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, శిధిలవస్థలో ఉన్న బిల్డింగ్ తీసివేత పనులకి ఒకటి రెండు రోజుల్లో ఇంజనీర్ వాళ్ళు వచ్చి ఎస్టీమెషన్ వేసి, అనంతరం పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.

## రెడ్‌సీపై దాడుల ప్రభావం

గత సంవత్సరం అక్టోబర్‌లో హమాస్, ఇజ్రాయెల్ మధ్య వివాదం తీవ్ర రూపం దాల్చింది. ఈ వివాదంలో అమెరికా, యునైటెడ్ కింగ్డమ్ (యుకె) దేశాలు ఇజ్రాయెల్‌కి మద్దతుగా నిలిచాయి. ఇరాన్ దేశం హమాస్‌కి మద్దతుగా నిలిచింది. ఇరాన్ మద్దతు గల హౌతి తిరుగుబాటుదారులు ఎలాగైనా అమెరికా, యుకె దేశాలపై ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా అమెరికా, యుకె దేశాల వాణిజ్య నౌకలపై దాడులు చేయడానికి నిర్ణయించుకున్నారు. ఈ దాడులకు అనువైన ఎర్ర సముద్రాన్ని వారు ఎంచుకొని దాడులకు తెగబడ్డారు. మధ్యధరా సముద్రం, ఎర్ర సముద్రాన్ని కలిపే కెనాల్‌ని సూయెజ్ కెనాల్ అంటారు. ఆ సూయెజ్ కెనాల్ గుండా వెళ్లే నౌకలను హౌతి మిలిటెంట్లు దాడి చేస్తున్నారు. ఇదే మార్గంలో భారత దేశ వాణిజ్య నౌకలు కూడా ప్రయాణిస్తాయి. ఈ దాడుల కారణంగా భారత నౌకలు ప్రత్యామ్నాయ మార్గమైన దక్షిణాఫ్రికా గుండా వెళ్ళవలసి వస్తుంది. ఈ మార్గం గుండా ప్రయాణించడం ద్వారా ప్రయాణ ఖర్చులు విపరీతంగా పెరగనున్నాయి. ఇది భారత ఆర్థిక పరిస్థితిపై ఇప్పటికిప్పుడు ప్రభావితం చూపనప్పటికీ, ప్రపంచ వాణిజ్యంలో ముల్టీప్లేయిర్ ఎఫెక్ట్ కారణంగా ఇది భారత వాణిజ్యంపై కూడా ప్రభావం చూపనుంది. పశ్చిమ దేశాలలో ఇటీవల సంఘటనల తీవ్రత దృష్టిలో ఉంచుకొని భారతీయ షిప్పింగ్ కంపెనీలు ఆందోళన చెందుతున్నవి. ఆర్ఆర్బి షిప్ చాటరింగ్ కంపెనీ ప్రకారం హౌతి దాడుల వలన షిప్పింగ్ ఖర్చులు దాదాపు మూడు రెట్లు పెరిగాయి. ఎర్ర సముద్రంలో జరిగిన ఈ సంఘటనలు షిప్పింగ్ పరిశ్రమనూ ఆందోళనకు గురి చేస్తున్నాయి . సముద్రంలో జరిగిన ఈ సంఘటన వెలుగులో రావడంతో కార్గో కంపెనీల యూరప్ వెళ్లే కంటైనర్లు సూయెజ్ కెనాల్ బదులుగా కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గంలో వెళ్తున్నాయి. ఇలా షిప్పింగులు దారి మరలించడం వలన రవాణా ఖర్చు దాదాపు 3 రెట్లు పెరిగింది. ఎర్ర సముద్రం భారత దేశానికి షిప్పింగ్ మార్గంలో ముఖ్యమైనది. భారత దేశం ఈ మార్గం ద్వారా యూరప్, పశ్చిమాసియా, ఆఫ్రికాకు ఎగుమతులు చేస్తుంది. సూయెజ్ కెనాల్ అనేది ఆసియా నుండి యూరప్ వెళ్లే అతి తక్కువ దూరం గల జలమార్గం, దానిని చేరుకోవటానికి ఓడలు ఎర్ర సముద్రం గుండా వెళ్లాలి. భారత దేశం ఎగుమతుల్లో దాదాపు 34% యూరప్, అమెరికా తూర్పు తీరానికి జరుగుతున్నాయి. మన ఎగుమతులలో ప్రధానమైనవి ఉక్కు, ఇంజినీరింగ్ వస్తువులు, వస్త్రాలు, బాస్మతి బియ్యం, చేపలు, ఇతర ఆహార ఉత్పత్తులు. ఇవి ప్రధానంగా ఆఫ్రికా ఇంకా పశ్చిమ దేశాలకు ఎర్ర సముద్రం గుండా ఎగుమతి చేయబడుతున్నాయి. ఇతర ప్రత్యామ్నాయ మార్గమైన కేప్ ఆఫ్ గుడ్ హోప్ నుంచి నౌకాయానం చేయడం వల్ల దాదాపు 10–14 రోజుల అధిక సమయం పడుతుంది. ఇలా అధిక సమయం పట్టడం వలన మన ఎగుమతి చేసే చేపలు, ఇతర ఆహార పదార్థాలు నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయి పాడైపోయే అవకాశం ఉంది. తద్వారా తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అంతే కాకుండా అధిక ఇంధన వినియోగం ద్వారా ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అనేక బీమా కంపెనీలు ఎర్ర సముద్రంలో ప్రయాణించే ఓడలకు ప్రీమియంలను 100 రెట్లు పెంచాయి. అంతేకాకుండా కొన్ని బీమా కవరేజీని పూర్తిగా నిలిపి వేశాయి. ప్రస్తుత పరిస్థితి కారణంగా భారతీయ ఎగుమతులకు ఇతర మార్కెట్ విభాగాల్లో పోటీ లేమి కారణంగా ముందు ముందు వ్యాపారం మందగించనుంది. అజయ్ శ్రీ వాస్తవ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు హౌతి దాడుల కారణంగా ఈ మార్గాన్ని Gate of Tears అనగా కన్నీళ్ల ద్వారంలా మారిందని పేర్కొన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా తన ముద్రను నిలుపుకున్న భారత దేశానికి డిమాండ్ మందగించిన నేపథ్యంలో 2023లో పశ్చిమాసియాలో నెలకొన్న భూగోళ రాజకీయ యుద్ధ పరిస్థితి వల్ల న్యూఢిల్లీలోని విధాన రూపకర్తలకు సవాలుగా మారనుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో దేశం మొత్తం ఎగుమతుల నుండి 30 బిలియన్ల మేర తగ్గవచ్చని అంచనా. రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ డెవలపింగ్ కంట్రీస్ ప్రాథమిక అంచనా ఆధారంగా, ఈ ఆర్థిక సంవత్సరంలో భారతీయ ఎగుమతులు 6.7% తగ్గవచ్చని పేర్కొంది. దుస్తులు తయారీ అధికంగా జరుగుతున్న భారత దేశం, పాకిస్తాన్ నుండి సరుకులకు కొంత అంతరాయం కలిగిందని యుఎస్ రూటర్స్ టార్గెట్ అనే సంస్థ వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద షిప్–బ్రోకర్ యూనిట్ అయిన క్లార్క్‌సన్ రీసెర్చ్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రకారం సూయెజ్ కెనాల్‌ను ఉపయోగించే ఓడల సంఖ్య డిసెంబర్ మొదటి అర్ధభాగంలో సగటు కంటే 44 శాతం తక్కువగా ఉందని జనవరిలో నివేదించింది. జనవరి మొదటి వారానికి 4 మిలియన్ల నుండి 2.5 మిలియన్లకు నౌకల స్థూల ఎగుమతి తగ్గింది. హౌతి తిరుగుబాటుదారులు డ్రోన్లు, నౌకా వ్యతిరేక క్షిపణులను ఆశ్రయించి, నౌకలను లక్ష్యంగా చేసుకున్నారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఓడ, సిబ్బందిని సీజ్ చేయడానికి వారు హెలికాప్టర్‌ను కూడా ఉపయోగించారు. వారు మొదట్లో ఇజ్రాయెల్‌కు వెళ్లే లేదా ఇజ్రాయెల్ నుండి వెళ్లే ఏదైనా ఓడను లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించినప్పటికీ, వారు ఇప్పుడు నార్వే, లైబీరియా వంటి దేశాలకు ఫ్లాగ్ చేయబడిన కంటైనర్ షిప్‌లు, ఆయిల్ ట్యాంకర్‌లతో సహా ఏదైనా ఓడపై దాడి చేస్తామని లేదా క్షిపణి కాల్పులు జరుపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. దాడుల పట్ల జాగ్రత్త వహించి, మెరస్క్ వంటి ప్రధాన షిప్పింగ్ కంటైనర్ కార్పొరేషన్‌లు తమ నౌకలను ఆఫ్రికా, కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ పంపుతున్నాయి. ఇది ఇతర ఖర్చులతో పాటుగా షిప్పింగ్, బీమా, ఇంధనం ఖర్చులను పెంచుతూ ఒక వారం లేదా రెండు వారాల పాటు ప్రయాణాలను పెంచుతుంది. కాగా భారత దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా ఈ సమస్యకు దౌత్యపరమైన పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తున్నది. విదేశాంగ మంత్రి జైశంకర్ ఇటీవల ఇరాన్‌తో చర్చలు జరిపారు. డిఫెన్స్ మంత్రిత్వ శాఖ కూడా సముద్ర మార్గం గుండా వెళ్లే నౌకలకు నిఘా పెంచాలని నిర్ణయించింది. దీని కోసం కంటైనర్ షిప్పులకు ఎస్కార్ట్ కల్పించింది. ఇలా హౌతి దాడులు భారత ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపెట్టనున్నాయి.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో తండాల అభివృద్ధి

**– శూన్యం పహాడ్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం**

పాలకవీడు, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలం, శూన్యంపహాడ్ గ్రామ పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను శుక్రవారం ఎంపిటిసి రమవత్ కవిత నీమా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొట్టమొదటి సారిగా మండల పరిషత్ నిధులు రూ. 2 లక్షలతో పాటు ఉపాధి హామీ పథకం నుండి విడుదలైన 5 లక్షలతో కలిపి సిసి రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గిరిజన తండాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ఇరిగేషన్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సహకారంతో ఈ పనులు జరుగుతున్నట్లు వారు తెలిపారు.



ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రావుల నరేందర్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశ్య నాయక్, వస్య నాయక్, రతన్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ రాము, కృష్ణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హెూరా హెూరీగా కుస్తీ పోటీలు



టేక్మాల్, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, వేల్పుగొండ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ తుంబులేశ్వర స్వామీ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీలలో పాల్గొనడానికి కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పహిల్వాన్లు పాల్గొన్నారు. ఈ పోటీలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. పైల్వాన్లు హెూరాహెూరిగా తలపడడంతో ఆసక్తిగా తిలకించారు. చివరి కుస్తీలో కామారెడ్డి జిల్లా అంతాపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ గెలుపొందటంతో శాలువాతో సన్మానించి ఐదు తులాల వెండి కడియాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, దాసు, రాఘవెందర్, యోగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయం

**– తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్**

**– ఎరుకల వెంకటేష్ గౌడ్**

తుర్కపల్లి, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ధ్యానబోయిన నవీన్, ప్రవీణ్ మాతృ మూర్తి దాన నర్సమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. దత్తాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో 2010 –11 బ్యాచ్ స్నేహితులు రూ.15000/– రూపాయల ఆర్థిక సహాయంను అందజేయడం అభినందిచ దగ్గ విషయమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు మృతురాలి కుమారుడు నవీన్ స్నేహితుడైన గుంటి రాజు యాదవ్ తో కలిసి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి



వీరు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పల బాలయ్య, కోడారి పరమేష్, నర్సయ్య, వెంకటేష్, యాకూబ్, రమేశ్, సూరబోయిన మల్లయ్య, సురేష్, మరియు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



యాచారం, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): యాచారం మండలానికీ నూతనంగా వచ్చిన తహసీల్దార్ అయ్యప్ప ని మాల్ గ్రామానికీ చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే నిరంతరం ప్రజలకి అందుబాటులో ఉండి ప్రతి సమస్య పరిస్కారం చేస్తు ప్రజల తో మమేకమై పేద ప్రజలకి ప్రభుత్వం మీద నమ్మకం కలిగె విధముగా ఏ సమస్య మీద వెళ్లిన న్యాయం చేస్తున్నా డిప్యూటీ తహసీల్దార్ కీర్తి సాగర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ టైపిస్ట్ బాలాజీ ని సన్మానం చేసి అభినందనలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమం లో సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ వర్కర్ గుండ్లపల్లి మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ మెంబెర్ అండెకర్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ముదిగొండ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై బిజెపి ప్రభుత్వ ధమనకాండ నశించాలి

**– రాతపూర్వక హామీలను అమలు చేయాలి**

**– సిఐటియు రైతు సంఘాల నిరసన**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులపై కొనసాగిస్తున్న దమనకాండను ఆపు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద రైతు కార్మిక సంఘాలతో కలిసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై బ్లాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతులు సంవత్సరకాలం చేసిన ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామనీ మద్దతు ధర చట్టం చేస్తామని రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని రాతపూర్వక హామీని ఇచ్చి అమలు చేయకుండా ఉండడంతో ప్రస్తుతము హర్యానా పంజాబ్ చండీగఢ్ రాష్ట్రాలలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం తమ బలగాలతో భాష్పవాయువులు వాటర్ కెనాన్లు రబ్బరు బులెట్లు ముళ్లకంచలు వేసి అనేక నిర్బంధాలకు గురిచేయడం సరికాదని, ఈ బుల్లెట్ల వర్షంలో శుభకరన్ సింగ్ అనే యువరైతు చనిపోయారని ఈ చావుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తూ కుటుంబాన్ని ఆదుకునీ గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ పండించిన



పంటకు మద్దతు ధర కల్పించాలని కోరుతున్న రైతులపై ఇలాంటి హేయమైన చర్యలకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులను యాజమాన్యాలకు కట్టు బానిసలను చేస్తున్నదని వెంటనే నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం రూ.26,000/– నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భిక్షం, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు సలువోజు సైదాచారి, గడ్డం రాములు, కల్లెం బుచ్చిరెడ్డి, మల్లేపల్లి రాంబాబు, వడ్డే రవి, చెరుపల్లి శివమ్మ, పాలకూరి ఆండాలు, పోలే వెంకన్న, ఎల్లయ్య, రమేష్, ఈర్ల మారయ్య, సల్లోజు విష్ణుమూర్తి, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు జాబ్ మేలను సద్వినియోగం చేసుకోవాలి

**– కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల ప్రవీణ్**



రామన్నపేట, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల ప్రవీణ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25 ఆదివారం రోజున నిర్వహిస్తున్న జాబ్‌మేళా ద్వారా సుమారు 5వేల మంది నిరుద్యోగులకు 65 పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# రెండు చుక్కలు పిల్లల జీవితాన్ని మార్చు

**- పిల్లలందరికీ పోలియో చుక్కలు వేహించాలి**

**- జిల్లా కలెక్టర్ సూచన**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): చిన్న పిల్లలు పోలియో వ్యాధి బారిన పడకుండా మార్చి 3 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాలలో పు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ట్రాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మార్చి 3 న ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలియో కేంద్రాలలో 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, 3 వ తేదీ ఏదైనా కారణం చేత చుక్కలు వేయించుకోలేని వారికి 4,5 తేదీలలో






ఇల్లిల్లు తిరిగి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేస్తాయని తెలిపారు. నల్గొండ జిల్లాలో సుమారు లక్ష 54 వేల 895 మంది 5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలు పోలియో బారిన పడి వికలాంగులు కాకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 1070 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, అలాగే 4280 పల్స్ పోలియో బృందాలను నియమించామని, 107 మంది సూపర్వైజర్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతంలోని పల్స్ పోలియో బృందాలు మురికివాడ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అలాగే ప్రాంతాల నుండి వచ్చిన వారికి, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఫ్యాక్టరీల లో పని చేసే వారి పిల్లలు, ఇతర చోట్ల పని చేసే వారి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ జమీర్, సర్వేలేన్స్ మెడికల్ అధికారి డాక్టర్ ప్రశాంత్, జిల్లా టాస్ఫోర్స్ కమిటీ సభ్యులు, హాజరయ్యారు.


# కరీంనగర్‌లో ఎడాపెడా 'కోత'లు

**- ఏడాది కిందట తూతూమంత్రంగా నోటీసులు, హెచ్చరికలు**

**- మళ్లీ యథాస్థితికి చేరిన ప్రయివేటు ఆస్పత్రుల దందా..**

**- అదే ప్రభుత్వాస్పత్రుల్లో పెరిగిన సాధారణ ప్రసవాలు**

**- సర్కారులో నార్మల్ డెలివరీలు 35శాతంగా ఉంటే.. 65శాతంలోపే శస్త్రచికిత్సలు..**



కరీంనగర్ : ప్రయివేటు వైద్యుల కాసుల కక్కుర్తి తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. సాధారణ ప్రసవానికి అవకాశం ఉన్నా అధిక ఫీజుపై ఆశతో ఎడాపెడా 'కోత'లు పెడుతున్నారు. పీఆర్ఓలు, ఇతర సిబ్బందిని నియమించుకుని మరీ ప్యాకేజీలు మాట్లాడుకుంటున్నారు. సాధారణ ప్రసవం కష్టమనే సంకేతాలు ముందే ఇస్తుండటంతో ఎలాగూ సిజేరియన్ తప్పదన్న భావనకు భార్యాభర్తలు వస్తున్నారు. అందులోనూ మంచి ముహూర్తంలో బిడ్డకు జన్మనివ్వాలనే ఆలోచన.. తమ బిడ్డ పురిటి నొప్పులు భరించలేదనే భావనతోడై సిజేరియన్లు పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. రెండేండ్ల క్రితం వరకూ సిజేరియన్ల కేసుల్లో వరుసగా మూడేండ్లు టాప్‌గా నిలిచిన కరీంనగర్‌పై స్పెషల్‌ఫోకల్ పెట్టగా కొంత తగ్గుముఖం పట్టినట్టే కనిపించాయి. తీరా యథాస్థితికి చేరుకుని ముందు నుంచే సాధారణ ప్రసవం పట్ల జాగ్రత్తలు, సూచనలు చేయకుండా భయాన్ని చూపుతూ 'ప్యాకేజీ'లు మాట్లాడుకుంటున్న తీరు కరీంనగర్ జిల్లాలో షరామామూలుగా మారిపోయింది. కరీంనగర్ జిల్లా ప్రయివేటు ఆస్పత్రుల్లో 90శాతం సిజేరియన్ కేసులే నమోదవుతున్నాయని రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ 2020 ఏప్రిల్ 5న నివేదిక ఇచ్చింది. అంతకుముందు 2019-2021 మధ్యకాలంలో సాగిన ప్రసవాల్లో కూడా కరీంనగర్‌లోనే అత్యధికంగా 82.4శాతం శాస్త్ర చికిత్స చేసినట్టుగా కౌన్సిల్‌ఫర్ సోషల్ డెవలప్‌మెంట్ తన నివేదికలో తెలిపింది. ఆ ఏడాది కాలంలో జిల్లా మొత్తంగా 4510 ప్రసవాల సంఖ్య నమోదైతే అందులో 3258 కేసులు శస్త్రచికిత్సలే ఉండటం గమనార్హం. ఇలా మూడేండ్లు వరుసగా రాష్ట్రంలోనే సిజేరియన్ కేసులు అత్యధికంగా నమోదవుతున్న జిల్లాగా పేరుకెక్కింది. దీనిపై సీరియస్‌గా దృష్టిసారించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సహా సంబంధిత శాఖ అధికారులను హెచ్చరించింది. సిజేరియన్ల కేసులు తగ్గుముఖం పట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అప్పటి కలెక్టర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మరీ ప్రయివేటు ఆస్పత్రులపై నిఘా పెంచారు. సాధారణ ప్రసవాల పెంపునకు కొంత ప్రయత్నమూ చేశారు. దాని కొనసాగింపును తరువాత వచ్చిన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ సైతం పర్యవేక్షించారు. ఫలితంగా ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య అమాంతం పెరిగిందిగానీ ప్రయివేటు నెమ్మదించింది. తీరా ఈ ఆర్నెళ్లకాలంలో మరింత ప్రయివేటులో కోతల సంఖ్య మరింతగా పెరిగింది.

# అన్నం పెట్టే రైతన్నలపై తుపాకీ తూటాల మోతలా

**- రైతును పొట్టన పెట్టుకున్న కేంద్రం**

**- తూటాలకుబలైన రైతులకు కోటి ఎక్స్గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**- సిఐటీయు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు**

**- జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలినిక్సన్**



దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో రైతు సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రైతులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి బిజెపి కేంద్ర హర్యానా ప్రభుత్వాలు యువరైతు శుభకరణ్ సింగ్ ను పోలీసులచే కాల్చి రైతులను పొట్టన పెట్టుకున్నరని సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆరోపించారు. శుక్రవారం నాడు కొత్తకోట చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు యువ రైతు అమరవీరునికి నివాళులర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పంజాబ్ బార్డర్ లోని నిరసన చేస్తుండగా రైతు శుభకరన్ సింగును క్రూరంగా హత్య చేశారని ఆయన ఆరోపించారు. కేంద్రము రైతుల పట్ల వ్యతిరేక ద్వారని తో కొనసాగుతుందని వారు అన్నారు. రైతుల హక్కులను కాలరాస్తూ గిట్టుబాటు ధరను కల్పించకుండా వ్యవహరిస్తుందని చెప్పారు. రైతాంగానికి వ్యతిరేకమైన రైతు చట్టాలను రద్దు చేసి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులతో చర్చలు జరిపి సమస్యలు వెంటనే పరిష్కరించి రైతులకు గిట్టుబాటు ధరలు వెంటనే ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రైతులపై బుల్డోజర్లు లారీలు టిప్పర్లతో రైతులు ఆందోళన చేస్తున్న స్థలంలో బీభత్సం సృష్టించి పదుల సంఖ్యలో రైతుల మరణానికి కారణం అయ్యారని, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ఢిల్లీలో రైతులపై జరిగిన కాల్పులను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు కురువన్న, కార్యదర్శి నెల్లూరు కురుమన్న, యాదయ్య, శివన్న, మల్లేష్, కొండన్న, వెంకటయ్య, శ్రీను, తిమ్మన్న, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సర్టిఫికేట్ అందుకున్న ఆర్టీఐ రాష్ట్ర ప్రతినిధులు

మల్హర్ రావు: రెండు రోజుల పాటు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటర్లో జరిగిన ఆర్టిఐ ఉద్యమకారుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. కోర్స్ డైరెక్టర్ వివిధ సక్సెస్ స్టోరీలు వివరించారు. ఆర్టీఐ చట్టాన్ని అందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేర్చుకున్న అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. శ్రీనివాస్ మాధవ్ రా0, సౌమ్య రాణి, రామచంద్రన్ లు శిక్షణ కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరికీ గ్రూపు ఫోటో, సర్టిఫికేట్ అందచేశారు. చివరగా అందరూ సహా చట్టం మీద ఫీడ్ బ్యాక్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల నుంచి హాజరైన ఆర్.టి.ఐ ఉద్యమ కారులు చింతల ,కుమార్,యాదవ్, చొప్పరి రాజయ్య, ముత్తోజు వేణాచారి



గ్రూపు ఫోటో, సర్టిఫికేట్ అందుకున్నారు.

# జాతర సేవలో ఎన్ఎస్ఎస్

తాడ్వాయి : తెలంగాణ కుంభమేళగా పేరొందిన సమ్మక్క సారక్క మేడారం జాతర లో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు విశేష సేవలందిస్తున్నారు. దదాపు ఐదు రోజుల నుండి కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు జాతరలో భక్తులకు సేవ చేస్తున్నారు . సుమారు 200 మంది ఆరు విభాగాలుగా ఏర్పడి డా .రఘువేందర్ రెడ్డి, (అబ్దుల్ కలామ్) ,హెచ్ రాజేశ్వార్ రావు (భగత్ సింగ్) డా ప్రవీణ్ (గాంధీ) బానోత్ వాలీయ నాయక్ (సుభాష్ చంద్రబోస్) రజనీకర్ (శీవాజీ) రాజ్ కమార్(నేహ్రూ)ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ల ఆధ్వర్యంలో పని చేస్తున్నారు.

పోలీస్ విభాగానికి రక్షణలో తోడుగా తప్పిపోయిన భక్తులను వారి వారి గమ్య స్థానాలకు చేరుస్తూ, నీరసంతో పడిపోతున్న భక్తులను దగ్గరలోని వైద్యశాలకు చేరవేస్తూన్నారు. అంతే కాదు క్యూ లైన్లో భక్తులకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తు జాతరకు సంబంధించిన అన్ని రకాల విభాగాల్లో తమవంతుగా సహాయం అందిస్తున్న కాకతీయ



విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం యొక్క పనితీరు అభినందనీయం.

# నల్లగొండ జిల్లా పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి శిక్షణ





నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల వ్యయ నిర్వహణ కమిటీ సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున ఎన్నికల

ఎక్స్ పెండించర్ అండ్ మానిటరింగ్ నోడల్ అధికారి, జిల్లా కోపరిటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ వ్యయ పరిశీలకులకుల బృందాలు, ఎంసీఎంసీ కమిటీ సభ్యులకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని ఎలా లెక్క కట్టాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చెక్ పోస్ట్ ల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించడం బ్యాంకుల ద్వారా మొత్తాలు దొరికిన సమయంలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతేకాక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయానికి సంబందించిన రిజిస్టర్ల నిర్వహణ, ఇన్కమ్ టాక్స్, కమర్షియల్ టాక్స్, కోపరేటివ్, లీడ్ బ్యాంక్, ఎక్సైజ్, ట్రాన్స్కో, పోలీస్, కోపరేటివ్, ట్రెజరీ, ప్లానింగ్ అధికారులతో కలసి పని చేయాలన్నారు. ఎన్నికల విధులలో భాగంగా వివిస్టి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసిసి, వివిస్టి, తదితర కమిటీలు పనిచేస్తాయన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) విధులు బాధ్యతలు, వ్యయ నిర్వహణ ప్రకటనలు జారీ అనుమతులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే న్యూస్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, ఎన్ఐసి అధికారి గణపతి రావు, ఎంసిఎంసి సభ్యులు శేషాచార్యులు, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: ఎమ్మెల్యే

పెద్దవంగర: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్బీ తండా, రెడ్డికుంట తండా, చిట్యాల, పెద్దవంగర గ్రామాల్లో పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య తో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అతి త్వరలోనే ఆరు గ్యారెంటీ పథకాల్లోని 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూ లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలకు సమాయత్తం కావాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, ఎంపీడీవో వేణుమాధవ్, పంచాయతీరాజ్ ఏఈ దయాకర్, నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తిరుపతి రెడ్డి, నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, దుంపల కుమారస్వామి, బానోత్ గోపాల్, బానోత్ జగ్గా నాయక్, బానోత్ సీతారాం నాయక్, చిలుక దేవేంద్ర సంజీవరావు, బెడద మంజుల, గద్దల ఉప్పలయ్య, దాసరి శ్రీనివాస్, ఓరుగంటి



సతీష్, పన్నీరు వేణు, యాకరాజు, చిలుక సంపత్, ఉప్పలయ్య, స్వామి, చంద్రమౌళి, చెరుకు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులు, అక్రమ కేసులు ఉద్యమాలను ఆపలేవు

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ**

**- కరీంనగర్ జైలునుంచి విడుదలైన భూపోరాట నాయకులకు ఘన స్వాగతం**

కరీంనగర్: అక్రమ కేసులు, బెదిరింపులు, అరెస్టులు.. ఉద్యమాలను ఆపలేవని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కేంత వరకూ అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ స్పష్టంచేశారు. జగిత్యాల జిల్లాలో పేదల ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసిన లెల్లల బాలకృష్ణ, తిరుపతి నాయక్, రజియా సుల్తానా 38 రోజులుగా కరీంనగర్ జైల్లో ఉండి, గురువారం విడుదలయిన సందర్భంగా వారికి సీపీఐ(ఎం) రాష్ట్ర, కరీంనగర్ జిల్లా నాయకత్వం పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటం చేసిన నాయకులు, పేదలపై అక్రమంగా కేసులు పెట్టి 38రోజులుగా జైల్లో నిర్బంధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా జైలు జీవితం గడిపి విడుదలైన లెల్లల బాలకృష్ణ, తిరుపతి నాయక్, రజియా సుల్తానాను వారు అభినందించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులను వదిలేసి, పేదలకు ఇంటి జాగాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న వారిని ప్రభుత్వం నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు. కొంతమంది స్థానిక ప్రజా ప్రతినిధులు కక్షపూరితంగా ప్రజా ఉద్యమాలను అణిచివేయాలని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలనే కుట్రతో పేదలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అర్హులైన పేదలందరికీ భూములు పంచి ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, గోరెంకల నర్సింహ, కరీంనగర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గిట్ల ముకుందరెడ్డి, రఫిక్, వినోద్, గజ్జల శ్రీకాంత్, నవీన్, గణేష్‌తో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరలో తీవ్ర విషాదం.. ఇద్దరు మృతి

తాడ్వాయి: మేడారం మహా జాతరలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరుకు చెందిన చింతల కొమురయ్య (68) సంవత్సరాలు గురువారం జాతరకు వచ్చారు. దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

అంతలోనే గుండెపోటు రావడంతో అక్కడే ఉప్పకూలిపోయాడు. పుట్ట హుటిన ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పుడే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మరోవైపు జంపన్న వాగులో స్నానం చేస్తూ మరొక వ్యక్తి గల్లంతయ్యారు. కామారెడ్డి జిల్లాకు చెందిన సాయిలు అనే వ్యక్తి వాగులో స్నానం చేస్తూ గల్లంతై మరణించినట్లు సమాచారం.

# జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి

**- భవిష్యత్తు అవసరాలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు**

**- డీపీఆర్‌లు సిద్ధం చేయాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ఆదేశం**

**- ఫ్లోటింగ్ సోలార్‌ను ప్రోత్సహిస్తాం.. సహకరిస్తాం : పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లు సింగరేణికి ఇవ్వడమే ఉత్తమం మంత్రి ఉత్తమ్**



హైదరాబాద్: పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా పుణరుత్పాదక విద్యుత్తు ప్రోత్సహకంలో భాగంగా జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సింగరేణి సంస్థ ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జలాశయాల్లో 1000 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంట్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటి ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి మత్స్య సంపదకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్టు వివరించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఇరిగేషన్ శాఖ నుంచి కావాల్సిన సహకారం అందించటంతో పాటు ప్రోత్సహిస్తామని తెలిపారు.

ప్రభుత్వ నిధులతో చేపట్టే జలాశయాలపై ప్రయివేటు ఏజెన్సీలు కాకుండా ప్రభుత్వ సంస్థలైన ఆర్థిక పరిపుష్టి కలిగిన సింగరేణి సంస్థ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ముందుకు రావటం పట్ల ప్రజలకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇందుకు సింగరేణి సంస్థను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

సాంప్రదాయేతర ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో 300 మెగా వాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి పనులు మొదలు పెట్టామని ఇప్పటి వరకు 224 మెగా వాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మిగతా 76 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయటానికి జరుగుతున్న పనులు నిర్మాణ దశలో ఉన్నాయని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాం మంత్రులకు వివరించారు. మల్లన్నసాగర్, లోయర్ మానేర్ డ్యాం జలాశాయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తయారు చేసిన ప్రణాళికల గురించి పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లోనూ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి జలాశయాల ఉపరితలం మీద ఆరు శాతం ఉపరితలం మాత్రమే వినియోగించడం వలన మత్స్య సంపదకు ఎలాంటి నష్టం ఉండబోదని తమ అధ్యయనంలో వెల్లడైన అంశాలను మంత్రులకు వివరించారు. సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరి రాహుల్ బొజ్జా, సింగరేణి సంస్థ డైరెక్టర్ ఎన్. వి. కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో కేంద్ర ప్రభుత్వ బృందం పర్యటన

**ఆరోగ్య శ్రీ సేవలపై పరిశీలన**

సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వ నేషనల్ హెల్త్ అథారిటీ బృందం గురువారం తెలంగాణ అరోగ్య శ్రీ సీఈఓ ఎన్ఆర్ విశాలాచ్చితో కలిసి హైదరాబాద్ నిమ్స్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొ. నగరి బీరప్ప వారిని ఆస్పత్రిలోని డయాలసిస్ సెంటర్‌కు తీసుకెళ్ళి అక్కడ రోగులకు అరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్న సేవలకు వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వివిధ విభాగాల్లో ఆరోగ్య శ్రీ ద్వారా రోగులకు అందుతున్న సేవల గురించి బోర్డు రూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిమ్స్ డైరెక్టర్ క్లుప్తంగా వారికి వివరించారు. బృందంలో నేషనల్ హెల్త్ అథారిటీ సీఈఓ దీప్తి గౌర్ ముఖర్జీ, అడిషనల్ సీఈఓ బసంత్ గార్గ్ ఉన్నారు. పరిశీలించిన వారితో పాటు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ రాజశేఖర్, డిప్యూటీ



మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ లక్ష్మీ భాస్కర్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ స్వర్ణలత, వివిధ శాఖాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి ద్వారానే సామాజిక న్యాయం

**- మాజీ రాయబారి వినోద్ కుమార్**

**- దళిత స్త్రీ శక్తి సంస్థ ఆధ్వర్యంలో.. 'దళిత ఆదివాసీ స్త్రీలు- సామాజిక న్యాయం' సదస్సు**

మెహదీపట్నం: సామాజిక న్యాయం స్త్రీ శక్తి ద్వారానే సాధ్యమని భారత మాజీ రాయబారి వినోద్ కుమార్ అన్నారు. దళిత స్త్రీ శక్తి సంస్థ ఏర్పడి 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ లక్డీకపూల్‌లోని అంబేద్కర్ రిసోర్స్ సెంటర్‌లో 'దళిత ఆదివాసీ స్త్రీలు- సామాజిక న్యాయం' అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను వివిధ దేశాల్లో భారత రాయబారిగా ఉంటూ భారతదేశం గురించి గొప్పగా చెప్పేవాడినన్నారు. కానీ ఇక్కడ కులం మతం పేరుతో మనువాదం రాజ్యమేలుతోందని వాపోయారు. స్త్రీలు అత్యంత శక్తివంతులని, వారు వారి శక్తిని తెలుసుకొని ఆచరణలో పెడితే సామాజిక న్యాయం సులభంగా సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ ఝాన్సీ మాట్లాడుతూ.. దళిత స్త్రీ శక్తి సంస్థ ఏర్పడిన 18 ఏండ్లలో ఆదివాసీ, దళిత స్త్రీలను ఏకం చేసి సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. దళిత, ఆదివాసీ స్త్రీలలో స్త్రీ పురుష సమానత్వం




పట్ల చైతన్యం కల్పించడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. అనంతరం దళిత స్త్రీ శక్తి 18వ వార్షిక నివేదికను వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. దళిత చట్టం, కుటుంబ హింస, మహిళల రక్షణ చట్టం గురించి వివరిస్తూ రచించిన పుస్తకాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ గోపీనాథ్, డాక్టర్ పద్మాకర్, డైరెక్టర్ సుధారాణి, చల్ల రామకృష్ణ, సైంటిస్ట్ చారులత, బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ రామకృష్ణ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఐదు ఎంపీ సీట్లకు కాంగ్రెస్‌కు ప్రతిపాదన

**- ఇండియా కూటమిని బలహీన పరిచేందుకు బీజేపీ కుట్ర**

**- హామీలు అమలు చేయాలంటున్న రైతులు ఉగ్రవాదులా?: నారాయణ**




హైదరాబాద్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు సీట్లకు కాంగ్రెస్‌కు ప్రతిపాదన పెట్టామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోని మగ్దూం భవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి వర్గ సభ్యులు అజీజ్‌పాష, పల్లా వెంకటరెడ్డి, పశ్యపద్మ, బాలనర్సింహా, బాల మల్లేశ్, హిమవంతరావుతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఐదు స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రతిపాదించామనీ, అందులో ఒకటైనా ఇవ్వాలని కోరారు. ఇండియా కూటమిని బీజేపీ నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తున్నదని విమర్శిం చారు. ఢిల్లీలో పోరాటం చేస్తున్న రైతులు ఉగ్రవాదులో, దేశ ద్రోహులో కాదని తెలిపారు. అన్నం పెట్టే రైతులపై దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన 30మందిని మోడీ పట్టుకురావాలని డిమాండ్ చేశారు. మోడీకి చేతనైతే స్విస్ బ్యాంక్‌లో దాచిన డబ్బును తీసుకురాగలడా?అని ప్రశ్నించారు. రాముడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఏపీలో రేపో మాపో కాంగ్రెస్ నాయకులను కలుస్తామన్నారు. ముఖ్యమంత్రిగా ఉంటేనే అసెంబ్లీకి పోతావా? ప్రతిపక్ష నాయకుడిగా పోవా? అలాంటప్పుడు ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేశావని కేసీఆర్‌ను ప్రశ్నించారు. అసెంబ్లీకి పోకుండా ఫామ్‌హౌజ్‌లో పడుకుంటూ పిరికిపందలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీకి రానోడు ప్రభుత్వ సొమ్మును ఎందుకు తీసుకుంటున్నావని ప్రశ్నించారు. కూనంనేని మాట్లా డుతూ ధనిక రాష్ట్రమైన తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నదన్నారు. కాళేశ్వరం వరప్రదాయని కాదనీ, అది రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంప దనంతా కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు ఖర్చు చేసి వృథా చేశారన్నారు. దాని నిర్మాణంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధరణిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రైతుల పోరా టానికి మద్దతుగా ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్టు ప్రకటించారు.

# గొర్రెల యూనిట్ల పంపిణీలో అక్రమాలు

హైదరాబాద్ : గొర్రెల యూనిట్ల పంపిణీ అక్రమాల కేసులో నలుగురు అధికారులు అవినీతి నిరోధకశాఖ అధికారులు గురువారం అరెస్టు చేశారు. అరెస్టయిన అధికారుల్లో కామారెడ్డి వెటర్నరీ ఏరియా ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ ధర్మపురి రవి, మేడ్చల్ పశుసంవర్ధకశాఖ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయి, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతి రెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేశ్ ఉన్నారు. గొర్రెల యూనిట్ల పంపిణీలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఏసీబీ అధికారులు రికార్డులను పరిశీలించడంతో పాటు బాధితుల నుంచి వివరాలు సేకరించి విచారణ జరిపారు. అయితే, బినామీ పేర్లతో అక్రమాలకు పాల్పడ్డట్లు తేల్చారు. 130 గొర్రెల యూనిట్లకు సంబంధించి రూ. 2.10కోట్ల మళ్లించినట్లు అధికారులు గుర్తించారు.

ఈ సొత్తు బినామీ ఖాతాలకు నిందితులు మళ్లించినట్లు గుర్తించారు. నలుగురు అధికారులు ప్రధాన నిందితుడు మొయిద్‌తో కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డట్లు ఏసీబీ తేలింది. అయితే, గొర్రెల కొనుగోలు బాధ్యతలను రవి, ఆదిత్య చూడగా.. డబ్బులు జమ చేయడానికి




ఇన్‌చార్జిలుగా రఘుపతిరెడ్డి, గణేశ్ ఉన్నారు. నలుగురు కలిసి మొయిద్ ఇచ్చిన ఖాతాల్లో అప్‌లోడ్ చేశారు. ప్రకాశం జిల్లా కొన్న గొర్రెలు మంచాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అయితే, ఖాతాల్లో డబ్బులు జమకాకపోవడంతో గతేడాది బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కేసు దర్యాప్తును పోలీసులు అవినీతి నిరోధకశాఖకు అప్పగించారు. దీనిపై విచారణ కొనసాగిస్తున్న అధికారులు గురువారం నలుగురిని అరెస్టు చేశారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

**విద్యుత్ సరఫరా చేస్తాం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



సిద్దిపేట: సిద్దిపేట పట్టణంలో పేలిపోయిన 220 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల రైతులు, గృహావసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని, ఆందోళన చెందొద్దని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం రాత్రి సిద్దిపేట పట్టణంలోని విద్యుత్ కేంద్రంలో 220 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, ప్రమా దానికి గల కారణాలను అడిగి తెలు సుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గృహ, వాణిజ్య, వ్యవ సాయ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్ నుంచి ట్రాన్స్‌కో డైరెక్టర్ జగత్ రెడ్డి, జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ ఎస్ఇ, అగ్ని మాపక శాఖ అధికారులు వచ్చి పక్క నున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపిం చకుండా చర్యలు తీసుకున్నార న్నారు. సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గృహ అవసరాలకు విద్యుత్ పునరుద్ధరించి నట్టు తెలిపారు. గురు వారం ఉదయం 5 గంటలకు వ్యవ సాయానికి కూడా విద్యుత్ సరఫరా చేసినట్టు చెప్పారు.

పేలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చాలా పాతదని, అది ఇప్పటికే దాని కెపాసిటీకి మించి పనిచేసిందని తెలిపారు. విద్యుత్ ప్రమాదానికి గల కారణాలపై విచార ణకు అధికారులను అదేశించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు దారిపల్లి చంద్రం, అత్తు, సూర్య వర్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేష్, పాల్గొన్నారు.

# టీవి యాంకర్ కిడ్నాప్ కేసులో తృష్ణ అరెస్ట్

టీవీ యాంకర్ ప్రణవ్ ను కిడ్నాప్ చేసిన నిందితురాలు తృష్ణ పోలీసులకు చిక్కింది. ప్రణవ్ ను పెళ్లి చేసుకునేందుకు కిడ్నాప్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 11న యాంకర్ ప్రణవ్ ను కొందరు బంధించారని ఫిర్యాదు అందిందని పోలీసులు తెలిపారు. తృష్ణ నుంచి తప్పించుకుని ప్రణవ్ పోలీసులను ఆశ్రయించాడు. నిందితురాలు తృష్ణ డిజిటర్ మార్కెటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. మాట్రిమోని వెబ్ సైట్ లో ప్రణవ్ ఫొటోలు చూసి తృష్ణ ఇష్టపడింది. ప్రణవ్ ను కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. తృష్ణను అరెస్ట్ చేసిన ఉప్పల్ పోలీసులు రిమాండ్ కు తరలించారు.



# దీటుగా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్స్

**- రూ.2500 కోట్లతో 100 పాఠశాలల భవనాల నిర్మాణం**

**- పైలెట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గం**

**- నియోజకవర్గ కేంద్రాల వారీగా నాలెడ్జ్ సెంటర్లు**

**- విద్యాశాఖ ఉన్నతాధికారుల సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్: ఇంటర్ నేషనల్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యా శాఖ అధికారులను అదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలపై విద్యా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలో పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఈ వార్షిక సంవత్సరంలో రూ. 2,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 100 ఎస్సీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాన్ని చేపడుతున్నట్టు వివరించారు. ఒక్కో రెసిడెన్షియల్ భవనానికి ప్రభుత్వం రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేసిందన్నారు. వాటి నిర్మాణాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరిగినందున నిర్మాణాల పనులు త్వరితగతిన ప్రారంభించటానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు వేర్వేరుగా ఉన్నట్టుగా కాకుండా ఇక ముందు నిర్మించే భవనాలు ఒక చోట ఉండే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించా లన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలు ఇంటిగ్రేటేడ్‌గా ఒకే చోట నిర్మాణం చేయటం వల్ల స్థల సమస్యను అధిగమించొచ్చని సూచించారు. అదే విధంగా కామన్‌గా అందేటి సౌకర్యాల వల్ల కొంత అదనపు ప్రయోజనం కలుగుతుంద న్నారు. అన్ని సామాజిక తరగతుల విద్యార్థులు ఒకే చోట ఉండటం వల్ల వారిలో సోదర భావాన్ని పెంపొందుతుందని చెప్పారు. దీంతో కుల రహిత సమాజానికి బాటలు వేసిన వారమవుతామన్నారు. మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయటానికి బాగుంటుందని వివరించారు. ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం కోసం మధిర నియోజ కవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను చింతకాని మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియం సమీపంలో ఉన్న పదెకరాల స్థలంలో నిర్మాణం చేయనున్నట్టు చెప్పారు. ఎస్సీ, బీసి, మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎర్రుపాలెం మండల పరిధిలో నిర్మాణం చేయడానికి స్థల ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధంగా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం జరుగటానికి కావాల్సిన స్థల ఎంపికను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణం త్వరగా జరుగటానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ప్లానింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అబ్దుల్ నదీంను ఆదేశించారు. అనంతరం బెంగళూర్‌కు చెందిన ఆర్కిటెక్ ప్రతినిధులు దేశంలో వివిధ ప్రాంతాల్లో వారు చేపట్టిన ఇంటర్ నేషనల్ మోడల్ పాఠశాలలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజేటేంషన్‌ను పరిశీలించారు. అన్ని హంగులతో అత్యుత్తమ ప్రమాణాలతో 100 రెసిడెన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలు ఒకే మోడల్‌గా చేపట్టాటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్దమయ్యే నిరుద్యోగులకు కోచింగ్ సౌకర్యం కోసం నాలెడ్జ్ కేంద్రాలను నియోజకవర్గ కేంద్రాల వారీగా ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటి సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాల నోటిఫికేషన్లకు జాబ్ క్యాలెండర్ ప్రకటించనున్న నేపథ్యంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన నిరుద్యోగులకు ఆర్థిక వెసలుబాటు కల్పించటానికి ఈకేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. జ్యోతిభాఫూలే ప్రజాభవన్ క్షేత్రంగా నియోజకవర్గాల్లోని నాలెడ్జ్ సెంటర్లకు వచ్చే నిరుద్యోగులకు నేరుగా ఆన్‌లైన్ ద్వారా కోచింగ్ ఇప్పించే ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ లక్ష్యం సఫలికృతం కావాటానికి కావాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను అదేశించారు.



# నేత చెబితేనే నిత్యావసరాలు



సూళ్లూరుపేట: వారందరూ మూడు రోజులపాటు నీటిలోనే ఉన్నారు.. ఇళ్ల ముందు సైతం మోకాటి లోతు వరకు నీరు చేరింది. ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోయారు. ఆ సమయంలో వారిని ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా పలకరించిన దాఖలాలు లేవు. ఆ తర్వాత కూడా వారు ప్రభుత్వ సాయానికి దూరమయ్యారు. నిత్యావసరాలకు అనర్హులయ్యారు. అదే పట్టణంలో భవంతుల్లో ఉండి.. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనని, అధికార పార్టీ నేతలు, వాలంటీరు సిఫార్సు ఉన్నవారందరూ అర్హులయ్యారు. ఇది మన పాలకుల లెక్క. దానినే అర్హత ప్రమాణంగా చూపుతూ స్థానిక అధికారులు నిత్యావసరాలు పంపిణీ చేశారు. జిల్లా ప్రజలను మిగ్‌జాం తుపాను నాలుగు రోజులపాటు గడగడలాడించింది. ఇది గూడూరు, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్లలోని తీర ప్రాంతంలో మరింతగా పంజా విసిరింది. ఆ ప్రాంత వాసులందరూ అతలాకుతలమయ్యారు. పూర్తిగా జనజీవనం స్తంభించింది. తీర ప్రాంతాల్లోని వారి ఇళ్ల చుట్టూ నీరు చేరింది. గత మంగళ, బుధవారాల్లో కొన్ని ప్రాంతాలు నీటిలోనే ఉన్నాయి. గురువారం నుంచి ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. ఆ తర్వాత రోజు నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లోని వారిని ఇళ్లకు పంపుతూ రూ.వెయ్యి నుంచి రూ.2,500 చొప్పున ఆర్థికసాయం అందించారు. ఆ తర్వాత ఇళ్లలో నీరు చేరిన వారందరికీ నిత్యావసరాలు ఇవ్వాలని ప్రభుత్వం తలచింది. ఆ మేరకు 25 కిలోల బియ్యం, కిలో నూనె, కందిపప్పు పంపిణీ చేశారు. ఈ నిత్యావసరాల పంపిణీలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. నిజమైన బాధితులను తప్పించారు. అనర్హులను సైతం బాధితులుగా చూపి, నిత్యావసరాలు అందించారు. పలుచోట్ల నేతల సిఫార్సు ఉన్న వారికి, వాలంటీర్ల పరపతి ఉన్నవారికి అందాయి. సూళ్లూరుపేటలోని కొన్ని ప్రాంతాల్లోకి కాళంగి వరద చేరింది. వరద ముంపు లేని ప్రాంతాల వారికి సైతం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇందులో పెద్ద భవంతుల్లోని వారూ ఉన్నారు. పురపాలిక పరిధిలో వట్రపాళెం, సాయినగర్, మహదేవయ్యనగర్, సూళ్లూరు, పరమేశ్వరినగర్, గణపతినగర్, బాపూజీ కాలనీలోకి వరద వచ్చింది. మొత్తం 11 వార్డు సచివాలయాల పరిధిలో 6,500 ఇళ్లలోకి నీరు చేరినట్లు దస్త్రాల్లో నమోదు చేసి నిత్యావసరాలు అందించారు. ఇందులో అధికారపార్టీ నేతల సిఫార్సుతోపాటు వాలంటీర్ల పలుకుబడితో అనర్హులు అందుకున్నారు.

# అద్దె భవనాలు.. అరకొర సౌకర్యాలు



పెద్దపల్లి: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో కనీస వసతులు లోపించడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత పెరుగుతుండటంతో వణికిపోతున్నారు. నీటిని వేడి చేసే యంత్రాలు లేక విద్యార్థులకు చన్నీటి స్నానం తప్పడం లేదు. ఈ ఏడాదికి సంబంధించి దుప్పట్లు సరఫరా చేసినా ఇప్పటికీ పిల్లలకు చేరలేదు. దీంతో ఇంటి నుంచి తెచ్చుకున్న వాటితో కాలం వెళ్లదీస్తున్నారు. సొంత భవనాలు లేక అద్దె భవనాలే దిక్కయ్యాయి. జిల్లాలో 2 సమీకృత, 10 ప్రీమెట్రిక్, 6 పోస్టు మెట్రిక్ ఎస్సీ వసతిగృహాల్లో మొత్తం 1,432 మంది విద్యార్థులున్నారు. 6 ప్రీమెట్రిక్, 8 పోస్టు మెట్రిక్ బీసీ వసతిగృహాల్లో 1,203 మంది, 2 ఎస్టీ వసతి గృహాల్లో 100 మంది ఉన్నారు. 6 పోస్టు మెట్రిక్ ఎస్సీ వసతిగృహాలకు గాను 4 చోట్ల, 6 బీసీ వసతిగృహాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. గురుకులాల ఏర్పాటుతో ఏటికేడు విద్యార్థుల సంఖ్య తగ్గుతుండగా సమీకృత వసతిగృహాల్లో సమస్యలపై విద్యార్థులు ఆందోళన బాట పడుతున్నారు. ఈ ఏడాది మెస్‌ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు ఇప్పటివరకు అందలేదు. జిల్లాలోని పలు వసతిగృహాల్లో కిటికీలకు తలుపుల రక్షణ లేకపోవడంతో చలి కొరికేస్తోంది. మరోవైపు దోమలు దాడి చేస్తున్నాయి. మూత్రశాలలు లేవు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారాయి. ప్రహరీ సక్రమంగా లేకపోవడంతో పిల్లలకు రక్షణ కరవైంది. ఎస్సీ వసతిగృహాలకు నాసిరకమైన మంచాలు, పరుపులు పంపిణీ చేయడంతో దెబ్బతింటున్నాయి. బీసీ వసతిగృహాలకు మంచాలు అందక నేలపైనే పడుకుంటున్నారు. మంథని సమీకృత బాలుర వసతిగృహంలో 105 మంది విద్యార్థులుంటున్నారు. సొంత భవనమే అయినా పూర్తి స్థాయిలో వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యార్థులుండే పైన గదుల్లో మరుగుదొడ్లను కొద్ది నెలలుగా శుభ్రపరచడం లేదు. తలుపుల కింది భాగంలో రంధ్రాలు పడ్డాయి. విద్యార్థుల గదుల్లో నాలుగు లైట్లకు ఒక్కోటి మాత్రమే ఉన్నాయి. పంకాలు సరిగ్గా పని చేయడం లేదు. విద్యుత్తు బోర్డులు పగిలిపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. వసతిగృహం బయట నిల్వ చేసిన చెత్తను 15 రోజులుగా మున్సిపాలిటీ సిబ్బంది తీసుకెళ్లడం లేదు. భోజనం సరిగ్గా వడ్డించడం లేదంటూ గత ఆగస్టు 15న విద్యార్థులు పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ధర్నా చేయగా అప్పటి నుంచి మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారు. అప్పట్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఇద్దరు సంరక్షకులను సస్పెండ్ చేశారు. ఆ తర్వాత గోదావరిఖని, కమాన్‌పూర్ వసతిగృహాల వార్డెన్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వారు చుట్టపు చూపుగా వస్తుండటంతో పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ కరవైంది. ధర్మారంలోని బీసీ బాలుర వసతిగృహంలో ధర్మారంతో పాటు పాలకుర్తి, గొల్లపల్లి మండలాలతో పాటు 80 మంది విద్యార్థులుంటున్నారు. రెండేళ్ల కిందటి వరకు స్థానిక ఎస్సారెస్పీ స్థలంలోని రేకులషెడ్లలో వసతిగృహాన్ని నిర్వహించారు. ఇబ్బందులు ఎదురవుతుండటంతో ప్రధాన రహదారి పక్కన అద్దె భవనంలోని ఒకటో అంతస్థులోకి తరలించారు. దుప్పట్లు, కార్పెట్లు అందించారు. అయిదేసి మరుగుదొడ్లు, స్నానాల గదులున్నాయి. అద్దె భవనం కావడంతో ఆట స్థలం లేదు.

# ప్రాణాలు పోతున్నా సూచికలేవీ?



పుత్తూరు : పుత్తూరు మండలంలోని తడుకు నుంచి పరమేశ్వరమంగళం వరకు గత రెండు నెలల్లో జరిగిన ప్రమాదాల్లో 15 మంది మృత్యువాత పడ్డారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమా దాలు ఆయా కుటుంబాల్లో శోకం మిగుల్చు తున్నాయి. పుత్తూరు బైపాస్ రోడ్డులోని కొండల చెరువు, పిల్లారిపట్టు క్రాస్ రోడ్డు వద్ద నిత్యం ప్రమా దాలు జరుగుతున్నాయి. మండలంలోని తొరూరుకు చెందిన మాజీ సర్పంచి కృష్ణయ్య గ్రామం నుంచి భార్య నందకుమారితో కలిసి పుత్తూరుకు వస్తుండగా కొండ చెరువు వద్ద వాహనం ఢీకొనడంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు. నిత్యం ఇలా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటి నివారణకు పోలీసు యంత్రాంగం గాని, జాతీయ రహదారుల అభివృద్ధి అధికారులు గానీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఈనెల 2వ తేదీన పుత్తూరు పట్టణ సమీపంలోని ఈశలాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రాహ్మణతాంగాల్‌కు చెందిన గణపతి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. పెళ్లీడుకొచ్చిన కుమారుడు మృత్యువాత పడడంతో ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. తడుకు వద్ద జరిగిన ప్రమాదంలో ఓ రైల్వే గుత్తేదారుల వద్ద పని చేస్తున్న కూలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జమ్మలమడుగు నుంచి తమిళనాడులోని పళ్లిపట్టుకు సిమెంటు లోడు దించి వెనుదిరిగి వెళ్తూ కేవీఎం అగ్రహారం వద్ద లారీ నిలిపి దుకాణంలో సిగరెట్ తీసుకోవడానికి దిగిన లారీ డ్రైవర్ రౌతాయ్(44)ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడ్డారు. కుటుంబసభ్యుల మృత్యువాతతో ఆ కుటుంబాలు కకావికలం అవుతున్నాయి

# ప్రయాణికులు పెరిగి.. ఆదాయం తగ్గి..



కరీంనగర్ : తెలంగాణ సర్కార్ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సు (ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు)ల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పించింది. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయడానికి అవకాశం ఇచ్చింది. ఈ నెల 9 నుంచి అమల్లోకి వచ్చిన ఈ విధానంతో బస్సుల్లో మహిళల సంఖ్య పెరగగా, రెగ్యులర్ ఆదాయం మాత్రం తగ్గింది. కరీంనగర్ రీజియన్‌లో ఈనెల 10, 11 తేదీల్లో ఆర్టీసీ బస్సులు 7 లక్షల కిలోమీటర్లు తిరగగా 7.93 లక్షల ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరారు. రూ.2.16 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. ప్రతి సోమవారం సాధారణంగా 3 లక్షలకు పైగా బస్సుల్లో ప్రయాణిస్తుండగా రూ.2 కోట్లకు పైగా ఆదాయం సమకూరేది. కానీ అతివలకు ఉచిత ప్రయాణం కల్పించిన తర్వాత ఈ సోమవారం ప్రయాణికుల సంఖ్య పెరిగి.. ఆదాయం తగ్గింది. సాధారణ రోజుల్లో కూడా 2.50 లక్షల మంది బస్సుల్లో వెళ్తుండగా రూ.1.50 కోట్ల వరకు ఆదాయం వచ్చేది. ప్రయాణికులు పెరుగుతున్నా సంస్థకు నిత్యం నగదు రూపంలో వచ్చే ఆదాయం మాత్రం రూ.60 లక్షల వరకు తగ్గుతుందని అధికారులు అంటున్నారు. మహాలక్ష్మి పథకం అందుబాటులోకి మహిళలకు ఉచిత ప్రయాణం నేపథ్యంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు సామర్థ్యానికి మించి వెళ్తున్నాయి. ప్లాట్‌ఫాంపై పది నిమిషాలు కూడా నిలవడం లేదు. పల్లెవెలుగుల్లోనూ అధికంగానే ఉంటున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచితే మరింత మెరుగైన సేవలతోపాటు సర్కార్ ఆశయం నెరవేరుతుందని ప్రయాణికులు అంటున్నారు. కరీంనగర్ రీజియన్‌కు మరో వంద బస్సులు అదనంగా ఇవ్వాలని స్థానిక అధికారులు ఉన్నతాధికారులను అడిగినట్లు సమాచారం. పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. వారు ఇబ్బందులు పడకుండా చూస్తున్నాం. అందరి సహకారంతో రానున్న రోజుల్లో ఇదే ఒరవడిని కొనసాగిస్తాం.

# సహకారానికి రెవెన్యూ గ్రహచారం



గూడూరు: సహకార పరపతి సంఘాల్లో రైతులకు రుణాలు దక్కడంలేదు. భూసర్వే చేపట్టిన గ్రామాల్లో రికార్డులు సొసైటీలకు అనుసంధానం కాక వన్‌బీలు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అటు పంట రుణాలతోపాటు వ్యక్తిగత రుణాలకు సహకార సంఘాలు దిక్కుగా మారిన పరిస్థితుల్లో ఆరు నెలలుగా సమస్య తలెత్తింది. దీనిని సరిచేయడానికి అటు ప్రభుత్వం.. ఇటు సహకార శాఖ కసరత్తు చేయకపోవడంతో తిప్పలు తప్పడం లేదు. జిల్లాలో 32 వరకు సహకార బ్యాంకులున్నాయి. వీటి పరిధిలో ఏటా రూ.1,098.21 కోట్ల రుణాలు ఇస్తున్నారు. ఇందులో పంట రుణాలు రూ.183.41 కోట్ల మేర ఉంటున్నాయి. వీటిని ఏటికేడు రైతులు చెల్లించాల్సి ఉంది. ఇలా చెల్లించిన వారికి మాత్రమే సున్నా వడ్డీ పథకం అమలు చేస్తారు. రోజు గడిచినా ఏ రైతుకు వడ్డీ మాఫీ రావడంలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతుండగా కొత్తగా రుణాలు తీసుకోవడానికి భూసర్వే పూర్తయిన గ్రామాల్లో వీలు లేకుండా పోయింది. తప్పని పరిస్థితుల్లో రైతులు ప్రైవేటు అప్పుల వైపు చూడాల్సి వస్తోంది. బ్యాంకులకు పరిధులు: బ్యాంకులు రుణాలు అందించడానికి పరిధులు ఏర్పాటు చేసుకున్నాయి. ఆరేడు గ్రామాలు కలిపి ఓ బ్యాంకు పరిధిలో దత్తతగా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో సహకార బ్యాంకులు వాటి పరిధిలో ఇదే పద్ధతి అమలు చేస్తున్నాయి. దీంతో రైతులు వారి పరిధిలోని బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. తిరుపతి జిల్లాలోని 69 గ్రామాల్లో సర్వే పూర్తి చేయగా.. రెండో దశలో 208 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి రికార్డులు అందిస్తున్నారు. ఆయా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు సచివాలయాల ద్వారా ఇస్తున్నారు. ఇవి అందుకున్న రైతులు సొసైటీల వద్దకు తీసుకెళితే మీ రికార్డులు మా వద్ద చూడటానికి వీలు లేదని ఆన్‌లైన్ ద్వారా రుణాలు ఇవ్వడానికి వీలు కాదని ఖరాకండిగా చెప్పేస్తున్నారు. దీంతో రైతులు అటు బ్యాంకులు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏటా రూ.15.01 కోట్ల మేర రుణాలు రైతులకు అందజేస్తున్నారు. ఇందులో అగ్రభాగం పంట రుణాలు కాగా.. ఈ ఏడాది రికార్డులు సక్రమంగా లేని ఆరు గ్రామాల్లో పంట రుణాలు ఇవ్వడానికి వీలు లేని పరిస్థితి. కాగా ఇక్కడ రుణాలు తీసుకున్న రైతులు సున్నా వడ్డీ పథకానికి దూరం అవుతున్నారు.

# సర్కారు బడులకు సౌర వెలుగులు



మెట్‌పల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుకు విద్యాశాఖ సంకల్పించింది. నాబార్డుకు చెందిన గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులతో సౌర యూనిట్లు ఏర్పాటు చేయాలని పునరుత్పాదక ఇంధన సంస్థ(టీఎస్ రెడ్కో)కు బాధ్యతలు అప్పగించింది. ఇందుకోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 646 పాఠశాలలను ఎంపిక చేశారు. సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటైతే పాఠశాలల్లో విద్యుత్తు బిల్లుల సమస్య తీరనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యుత్తు ఛార్జీల భారం తప్పడం లేదు. ప్రభుత్వం పాఠశాలలకు మంజూరు చేసిన నిధుల్లో ఎక్కువ శాతం బిల్లుల చెల్లింపునకు వెచ్చిస్తున్నారన్న వాదనలున్నాయి. పైగా తరగతి గదుల్లో మన ఊరు-మన బడిలో భాగంగా బల్బులు, పంకాలు బిగించారు. అంతేకాకుండా డిజిటల్ విద్యలో భాగంగా కంప్యూటర్లు, ఇంటరాక్టివల్ ప్యానళ్లను సైతం అమర్చారు. పాఠశాల నీటి అవసరాలకు బోరు మోటారుకు విద్యుత్తు అవసరం ఉంటుంది. దీంతో నెలనెలా వచ్చే విద్యుత్తు బిల్లులు కట్టలేక, సకాలంలో గ్రాంటు విడుదల కాక బకాయిలు పేరుకుపోతున్నాయి. బిల్లుల భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా పాఠశాలల్లో సౌర విద్యుత్తును అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు అదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లో సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల సంఖ్య, పాఠశాల అవసరాలను బట్టి కనిష్ఠంగా 2 కిలోవాట్ నుంచి గరిష్ఠంగా పది కిలో వాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఇందుకోసం ఒక కిలోవాట్‌కు రూ.లక్ష చొప్పున గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులను వెచ్చించనున్నారు. అయిదేళ్ల నిర్వహణతో పునరుత్పాదక ఇంధన సంస్థ టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 2 కిలోవాట్లు, ఉన్నత పాఠశాలల్లో 5 కిలోవాట్లు, ఆదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లో 10 కిలోవాట్ల సామర్థ్యం గల యూనిట్ల ఏర్పాటుకు నిర్ణయించారు. ఆదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలల్లో వసతి గృహాలు ఉండటం వల్ల విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉంటుంది. వీటిని పరిశీలించి అక్కడ ఎక్కువ సామర్థ్యం చేయనున్నారు. పాఠశాలల అవసరాలను బట్టి విద్యుత్తును వినియోగిస్తున్నారు. కొన్ని చోట్ల నెలనెలా బిల్లులు చెల్లించేందుకు గ్రాంటు లేక బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుతో ఉపశమనం లభించనుంది. వీటి ఏర్పాటుతో విద్యుత్తు వినియోగానికి ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా పాఠశాలకు సరిపడా విద్యుత్తు వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. సౌర యూనిట్ల ఏర్పాటుతో పాఠశాలలకు విద్యుత్తు బిల్లుల సమస్య ఉండదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చేతికొచ్చిందేం లేదు.. చేయూత ఇవ్వండి



అనంతపురం:మా జీవితంలోనే ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులు చూడలేదు. విత్తనం నాటిన నుంచి వర్షం జాడేలేదు. మొక్కల్లో పూత, కాయ కూడా రాకుండా పంటలు నిలువునా ఎండిపోయాయి. రైతాంగాన్ని బతికించండయ్యా అంటూ కేంద్ర కరవు బృందం ఎదుట రైతులు ఏకరవు పెట్టారు. అనంతపురం గ్రామీణం కందుకూరుకు చెందిన రైతు నారాయణప్ప ఎండిపోయిన కంది పంట పొలాన్ని సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి పంకజ్ యాదవ్, ఇతర సభ్యులు పరిశీలించారు. పంట సాగుపై రైతులతో ఆరా తీశారు. ఎకరాకు రూ.15 వేల వరకు పెట్టుబడి పెట్టి, పూర్తిగా నష్టపోయామని నారాయణప్ప కరవు బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడే రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఖరీఫ్‌లో ఐదెకరాల్లో రూ.1.08 లక్షలు పెట్టుబడి పెట్టి వేరుసెనగ సాగు చేస్తే రూ.20 వేలు చేతికొచ్చింది. రూ.88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ.17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా. ఎరువు, పురుగు మందులతో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. పండించిన పంటకు మార్కెటింగ్ సౌకర్యం లేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కాలువ తవ్వారు. చెరువులకు నీరివ్వలేదు. గ్రామాల్లో తాగునీటికి కష్టంగా ఉంది. పశు గ్రాసం లేక పాల దిగుబడి తగ్గిపోయింది.చేస్తే రూ.20 వేలు చేతికొచ్చింది. రూ.88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ.17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా. పంట సాగుకు బంగారం బ్యాంకుల్లో తాకట్టు పెట్టా' అంటూ వివరించారు. బృందం సభ్యులతో పాటు డీఏవో ఉమా మహేశ్వరమ్మ, డీడీహెచ్ రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీడీ ఫిరోజ్, ఏడీఏ రవి, తహసీల్దారు విజయలక్ష్మి, ఏవో సాయిలక్ష్మి పాల్గొన్నారు.రెవెన్యూ భవన్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చేస్తే రూ.20 వేలు చేతికొచ్చింది. రూ.88 వేలు నష్టపోయా. హెక్టారుకు రూ.17 వేలు పరిహారం ఇస్తామంటున్నారు. కనీసం పెట్టుబడి ఖర్చులన్నీ ప్రభుత్వం అందించి ఆదుకోవాలని చేతులెత్తి వేడుకున్నారు. చియ్యేడు రైతు త్రిలోక్‌నాయుడు మాట్లాడుతూ.. 'పదెకరాల్లో కంది సాగు చేస్తున్నా. వర్షం లేక నష్టపోయా.ఈ సందర్భంగా సత్వరం రూ.329.82 కోట్లు కరవు సాయం అందించాలని కలెక్టర్ గౌతమి కోరారు. తొలుత శాఖల వారీగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఆ తర్వాత నష్టాలు, సాయంపై కంప్యూటర్ స్లైడ్స్ ద్వారా అధికారులు బృందానికి వివరించారు. 16 రకాల పంటలు సాగు చేశారని, మొత్తం 63 శాతం సాగు నమోదైందన్నారు. 2,35,408 రైతులకు సంబంధించి 2,12,025 హెక్టార్లలో పంటలు నష్టపోయారని తెలిపారు. ఒక్క వ్యవసాయ, ఉద్యానం కింద రూ.20.18 కోట్లు సాయం చేయాలని అభ్యర్థించారు. పశు సంవర్ధక శాఖకు రూ.1.74కోట్లు, గ్రామీణ నీటి సరఫరా కోసం రూ.7.04 కోట్లు, పట్టణ నీటికి రూ.2.72 కోట్లు, ఉపాధి పథకం కింద రూ.116.52 కోట్లు ఇవ్వాలని కోరారు.

# వెన్ను విరిచిన మిగ్‌జాం- పంటలకు అపార నష్టం



చిత్తూరు :ఎంతో వ్యయప్రయాసలతో సాగు చేసిన పంటలు వర్షాలతో దెబ్బతిన్నాయి. ప్రధానంగా జిల్లాలోని నగరి డివిజన్‌లో వరి, వేరుసెనగ, ఉద్ది పంటల సాగు చేపట్టారు.నష్టపోయిన విస్తీర్ణంలో 234 హెక్టార్లకే రాయితీ విత్తనం పంపిణీకి వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపింది. వేరుసెనగ విత్తు 100 క్వింటాళ్లు, ఉద్దు విత్తు 3 క్వింటాళ్లు, నువ్వులు 9.5 క్వింటాళ్ల పంపిణీకి వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ఎకరాకు రూ.20-30 వేలు పెట్టుబడి వెచ్చించారు. అన్ని పంటలను కాపాడుకునేందుకు రైతులు ఎంతో శ్రమ పెట్టారు. ఎన్నో ఆశలతో సాగు చేస్తే వర్షార్పణం కావడంతో ఆర్థికంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లో 137 గ్రామాల పరిధిలో 857 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. 1613 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. అత్యధికంగా నింద్ర, విజయపురం, నగరి మండలాల్లో నష్టం వాటిల్లింది. వరి రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లింది. వర్షానికి పంట నష్టపోయిన విస్తీర్ణంలో 234 హెక్టార్లకే రాయితీ విత్తనం పంపిణీకి వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపింది. వేరుసెనగ విత్తు 100 క్వింటాళ్లు, ఉద్దు విత్తు 3 క్వింటాళ్లు, నువ్వులు 9.5 క్వింటాళ్ల పంపిణీకి వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే బాధిత రైతులకు రాయితీ విత్తనాలు అందజేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.ఖరీఫ్‌లో సాగై దెబ్బతిన్న పంటల బాధిత రైతులకు రాయితీ విత్తు పంపిణీ లేనట్లే. నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందజేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. కేవలం రబీలో సాగు చేపట్టి నష్టపోయిన రైతులకే రాయితీ విత్తు పంపిణీ చేయనున్నారు. రబీ సీజన్ వరి పంట దెబ్బతిన్న బాధితులకు వారి అభీష్టం మేరకు రాయితీ విత్తు అందజేయాలని రైతులు కోరుతున్నారు.

# రెండున్నర నెలల్లో 13 పులులు మృతి..

## మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారుల్లో కలవరం



హైదరాబాద్, : తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతాల్లో వరుసగా పులులు మృతి చెందడం అధికారులను కలవరపెడుతున్నది. గతేడాది జనవరి 1 నుంచి డిసెంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా 200కుపైగా పులులు మృతి చెందినట్టు తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, గత రెండున్నర నెలల్లో మహారాష్ట్ర, తెలంగాణలోనే 13 పులులు మృత్యువాత పడటంతో రెండు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు ఆందోళన చెందతున్నారు. వాస్తవానికి మహారాష్ట్ర, తెలంగాణ అడవుల్లో పులుల సంతతి పెరిగింది. దీంతో వాటిపై ఒత్తిడి పెరిగి స్థావరాల ఏర్పాటు కోసం సమీప గ్రామాల్లోకి ప్రవేశిస్తున్నాయి. పంట పొలాల్లో సంచరిస్తూ మనుషులు, పశువులపై తరచూ దాడులకు పాల్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని చంపేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల విషప్రయోగానికి గురైన ఓ పశువును తిని రెండు పులులు మరణించడమే ఇందుకు నిదర్శనం. ఇప్పటివరకు స్థానికుల సహకారంతో అడవులను, వన్యప్రాణులను రక్షించే వాళ్లమని, ఇప్పుడు ప్రజలే వణ్యప్రాణులను చంపుతుండటం ఆందోళన కలిగిస్తున్నదని అటవీశాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణపై మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా పులులు, ఇతర క్రూర మృగాల ఉనికిని తెలుసుకుని సంబంధిత సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు తొలుత ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించి, కార్యాచరణ రూపొందించాలన్న అభిప్రాయానికి వచ్చారు. తడోబా, కవ్వాల్ టైగర్ రిజర్వుల పరిధిలో పులుల కదలికలను పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతికతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయడంతోపాటు వన్యప్రాణుల సంరక్షణపై అటవీ గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. జాతీయ గణాంకాల ప్రకారం 2022 నాటికి దేశంలో 3,167 పులులు ఉన్నాయి. వీటిలో 204 పులులు నిరుడు జనవరి 1 నుంచి డిసెంబర్ 25 మధ్య కాలంలో మృతి చెందినట్టు వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ సొసైటీ ఆఫ్ ఇండియా (డబ్ల్యూపీఎస్ఐ) వెల్లడించింది. మహారాష్ట్రలో 52, మధ్యప్రదేశ్‌లో 45 , ఉత్తరాఖండ్‌లో 26, తమిళనాడులో 15, కేరళలో 15, కర్ణాటకలో 13, అస్సాంలో 10, రాజస్థాన్‌లో 10, ఉత్తరప్రదేశ్‌లో 7, బీహార్‌లో 3, ఛత్తీస్‌గఢ్‌లో 3, ఒడిశాలో 2, ఏపీలో 2, తెలంగాణలో ఒకటి చనిపోయినట్టు వివరించింది. వీటిలో 79 పులులు వేటగాళ్ల వల్ల, 46 పులులు అంతర్గత ఘర్షణల వల్ల, 7 పులులు ప్రమాదాల వల్ల, 2 పులులు ఇతర జంతువుల దాడుల వల్ల, ఒక పులి స్థానికుల దాడిలో మృతిచెందినట్టు వివరించింది.

# సమీకృత మార్కెట్ సేవలెప్పుడో..?




జగిత్యాల పట్టణం: రైతులు పండించే అన్ని ఉత్పత్తులతోపాటు దిగుమతి చేసుకున్న ఇతరత్రా వస్తువులన్నీ ఒకేచోట వినియోగదారులకు అందించే సమున్నత లక్ష్యంతో పట్టణంలో ఏడాదిన్నర క్రితం సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణాన్ని రూ.6 కోట్లతో చేపట్టారు. పట్టణ నడిబొడ్డున ఉన్న జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు 2 ఎకరాల విశాలమైన స్థలంలో రెండు పెద్ద షెడ్లు నిర్మించారు. జిల్లాకేంద్రంలో అన్ని రకాల ఉత్పత్తులు టోకు, రిటైయిల్‌గా వినియోగదారులు పొందేవిధంగా ఇందులో 120 చిన్న షెడ్లను ఏర్పాటు చేశారు. నిర్మాణ బాధ్యతలు ప్రజారోగ్యశాఖ నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు 80 శాతం మేర పనులు పూర్తయ్యాయి. 2023లోనే వినియోగంలోకి తేవాలనే ఉద్దేశంతో పురపాలక శాఖ మాజీ కేటీఆర్ గత అక్టోబరు 3న సమీకృత మార్కెట్‌ను ప్రారంభించారు. 3 నెలలు గడిచినా ఇప్పటి వరకూ వినియోగదారులకు మార్కెట్ సేవలు కల్పించలేకపోయారు. సమీకృత మార్కెట్‌లో ఇంకా చాలా పనులు మిగిలి ఉన్నాయి. పార్కింగ్ టైల్స్, చుట్టూ ప్రహరీ నిర్మించాల్సి ఉంది. షెడ్డు చుట్టూ ప్రస్తుతం రేకులు అడ్డుగా నిలిపారు. డ్రైనేజీ వ్యవస్థ, మూత్రశాలలు ఇతరత్రా సౌకర్యాలు సమకూర్చాల్సి ఉంది. రైతులు సేదతీరేందుకు సదుపాయం, షెడ్లలో విద్యుత్తు సౌకర్యం తదితర పనులన్నీ మిగిలిపోయాయి. మూడు నెలలుగా మార్కెట్‌లో ఎలాంటి పనులు కొనసాగడంలేదు. ప్రస్తుతం ప్రజారోగ్యశాఖ ఆధీనంలో ఉన్న మార్కెట్ పురపాలక సంఘానికి అప్పగించాల్సి ఉంది. వ్యాపారులకు షెడ్లను కేటాయించకపోవడంతో వారిలో సందిగ్ధం నెలకొంది. పండ్లు, పూలు, కూరగాయలు, మాంసం, చేపలు అన్ని రకాల ఉత్పత్తులు ఒకేచోట వినియోగదారులకు అందించే ఉద్దేశం మంచిదే అయినా పట్టణవాసులు ఏ మేరకు సేవలు వినియోగించుకుంటారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో ఇప్పటికే గడియారం మార్కెట్, పాతబస్టాండ్ ఇందిర మార్కెట్, రైతుబజార్, అంగడిబజార్, నటరాజ్ చౌరస్తా ప్రాంతాల్లో మార్కెట్లు కొనసాగుతున్నాయి. ఇవికాకుండా పలు ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలోనూ రైతులు తమ ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. గడిచిన పదేళ్లలో పట్టణం నలువైపులా విస్తరించింది. ఈ క్రమంలో చిన్న మార్కెట్లు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 1.20 లక్షల జనాభా ఉన్న పట్టణంలో అందరూ సమీకృత మార్కెట్‌కు రావాలనే ప్రభుత్వ సంకల్పం ఏ మేరకు సఫలీకృతం కానుందో వేచిచూడాలి.

# సమీపిస్తున్న గడువు..పనుల్లో కదలిక కరవు



వీర్నపల్లి: అసంపూర్తి నిర్మాణాలు సౌకర్యవంతమైన ప్రయాణానికి అడ్డంకిగా మారుతున్నాయి. కొంత వేగానికే ఎగిసిపడే దుమ్ము ఇళ్లలోకి చేరి జనాలను అనారోగ్యానికి గురి చేస్తోంది. అయిదేళ్లుగా ముందుకు కదలని రహదారి విస్తరణ పనులతో వీర్నపల్లి వాసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుంచి కోనరావుపేట మండలం మరిమడ్ల వరకు రూ.25 కోట్లతో చేపట్టిన రెండు వరుసల రహదారి నిర్మాణం పూర్తయి అయిదేళ్లు గడుస్తోంది. అప్పుడే వీర్నపల్లి మండల కేంద్రంలో రహదారి విస్తరణతోపాటు ఏడు వంతెనల నిర్మాణానికి మరో రూ.25 కోట్లు మంజూరయ్యాయి. దారికి ఇరువైపులా ఇళ్లను కోల్పోయే యజమానులకు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేశారు. వాళ్ల అంగీకారంతో గ్రామ పంచాయతీ సైతం 56 అడుగుల మేర విస్తరణ పనులకు తీర్మానం ఇచ్చింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు విస్తరణకు సంబంధించి అక్కడక్కడ పనులు ప్రారంభించి వదిలేశారు.
కిలోమీటరు పైగా పనులు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ గుత్తేదారు చేయడం లేదు. 24 కిలోమీటర్ల రహదారిలో కొత్తగా ఏడు వంతెనలు నిర్మించాలి. అయిదు వంతెనలకు సంబంధించిన పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో దారి ఇరుకుగా మారి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆయా ప్రదేశాల్లో ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. 24 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం 2018లో పూర్తికాగా ఇప్పటికీ డివైడర్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదు. ఈ రోడ్డు నిర్వహణ గడువు సైతం ముగిసింది. అక్కడక్కడా పాడైపోయినా మరమ్మతులు చేపట్టడం లేదు. పనుల విషయమై ఆర్అండ్‌బి ఏఈ కిరణ్‌తో మాట్లాడగా వీర్నపల్లిలో రహదారి విస్తరణకు సంబంధించిన పనులకు నిధుల విడుదలకు విన్నవించామన్నారు. వంతెనల వద్ద అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, రహదారికి సంబంధించిన పనులు పూర్తి కాగానే సూచిక బోర్డులు, చారలు ఏర్పాటు చేస్తామన్నారు. 24 కిలోమీటర్లకు సంబంధించిన రోడ్డు నిర్వహణ గడువు ముగిసిందని పాడైన రోడ్డును పరిశీలించి మరమ్మతులకు నివేదిస్తామని చెప్పారు.

# సీసీఐకే రైతుల మద్దతు



జమ్మికుంట: ప్రైవేట్ వ్యాపారులు పత్తిని మద్దతు ధరకు ఖరీదు చేయకపోవటంతో రైతులు సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)కు అధిక మొత్తంలో పత్తిని విక్రయిస్తున్నారు. ప్రస్తుత సీజన్ ఆరంభంలో ప్రైవేట్ వ్యాపారులు కొద్దిమేర పత్తిని ఖరీదు చేసినా.. మూడు నెలలుగా ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధరకు ఖరీదు చేయటం లేదు. గత నవంబర్ నుంచి ప్రధాన వ్యవసాయ మార్కెట్లు, ఆయా ప్రాంతాల్లో ఒప్పందం చేసుకున్న జిన్నింగ్ మిల్లుల్లోని కొనుగోలు కేంద్రాల్లో సీసీఐ మద్దతు ధరకు పత్తి కొనుగోళ్లు చేపట్టింది. ప్రస్తుత సీజన్‌లో కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గోపాలరావుపేటలో ప్రైవేట్ వ్యాపారులు 65,387 క్వింటాళ్ల పత్తిని ప్రైవేట్ వ్యాపారులు ఖరీదు చేయగా, సీసీఐ 1,10,334 క్వింటాళ్ల పత్తిని ఖరీదు చేసింది. 20 రోజులకు పైగా యార్డు కంటే సీసీఐ అధిక మొత్తంలో పత్తిని ఖరీదు చేస్తూ వస్తోందని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి జి.రెడ్డినాయక్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌పై ఆధార పడే పత్తి ధర క్రమేణా పడిపోతూ వస్తోంది. 2021-22లో జమ్మికుంట మార్కెట్‌లో క్వింటా పత్తి రికార్డు స్థాయిలో రూ.14 వేల ధర పలికింది. 2022లో రూ.9,100కు పడిపోయింది. గత నవంబర్‌లో రూ.7,600 పలకగా, తాజాగా రూ.6,920కు ఇరవై రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఖరీదు చేస్తున్నారు. మొదట్లో సీసీఐ మద్దతు ధర రూ.7,020కు ఖరీదు చేసినా.. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, పత్తి గింజల ధర తగ్గుదల, అధిక తేమ, నాణ్యత లేకపోవటం తదితర కారణాలతో ధర తగ్గింది. పత్తిని జిన్నింగ్ చేసి పత్తి గింజలను వేరు చేస్తారు. ఈ గింజల ధర రూ.2,950 నుంచి రూ.2,500 తగ్గింది. దీంతో జిన్నింగ్ మిల్లుల్లో పత్తి గింజల నిల్వలు పేరుకుపోయాయి. పత్తి గింజలను హరియాణా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జమ్ముకశ్మీర్ తదితర ప్రాంతాలకు విక్రయిస్తామని.. ప్రస్తుతం డిమాండ్ లేక ధర తగ్గడంతో మిల్లుల్లోనే నిల్వ చేశామని వ్యాపారులు పేర్కొంటున్నారు. దూది బేళ్లను 99 శాతం తమిళనాడుకు విక్రయిస్తామని, ధరలు పరిశీలించి రవాణా చేస్తామని చెబుతున్నారు.

## వ్యూహాత్మక ఎత్తుగడలతో సన్నద్ధం

కరీంనగర్: లోక్‌సభ ఎన్నికల దిశగా ప్రధాన పార్టీలు అడుగులేస్తున్నాయి.. ఇటీవల శాసనసభ ఎన్నికల తరవాత పార్టీ పరిస్థితిని క్షేత్రస్థాయిలో అంచనా వేస్తూనే లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడంపై ఆయా పార్టీల అధిష్ఠానాలు దృష్టి సారించాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలు మూడు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్నాయి. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గాలుండగా.. కరీంనగర్ పరిధిలో కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాలున్నాయి. పెద్దపల్లి పరిధిలో రామగుండం, పెద్దపల్లి, ధర్మపురి, మంథనితోపాటు మంచిర్యాల జిల్లాలోని మరో మూడు అసెంబ్లీ సెగ్మెంట్‌లున్నాయి. భారాస బుధవారం నుంచి లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి పరిస్థితిని తెలుసుకుంటుండగా.. కాంగ్రెస్, భాజపాలు బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి. రాష్ట్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి ఈ లోక్‌సభ ఎన్నికలు అసలు సిసలు సవాలుగా మారబోతున్నాయి. మూడు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఎక్కువ ఎ మ్మెల్యేలు ఈ పార్టీ నుంచి గెలవడంతో ఎట్టి పరిస్థితుల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంపై ఆ పార్టీ దృష్టి పెట్టింది. కరీంనగర్ ఎంపీ స్థానంలోని వేములవాడ, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ లు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. పెద్దపల్లి ఎంపీ స్థానంలోని ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగుర వేయగా చెన్నూరు వివేక్ కుమారుడు బరిలో నిలుస్తారనే ప్రచారం జరుగుతోంది. కరీంనగర్ ఎంపీ స్థానానికి మొదట్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరు వినిపించినా నిజామాబాద్ స్థానం ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించడంతో దీంతో ఆయన అక్కడ బరిలో ఉంటారనే ప్రచారం జరుగుతోంది. దీంతో కీలకమైన కరీంనగర్ స్థానం నుంచి రంగంలో నిలిచేదెవరనే ప్రశ్న పార్టీలో ఉత్పన్నమైంది. ఓ విద్యాసంస్థ అధినేతతోపాటు ప్రజల్లో పట్టున్న బలమైన నేతలపై దృష్టి సారించినట్లు సమాచారం. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఈ ఎన్నికలపై పార్టీ సమీక్ష జరిపింది. రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన భారాస మళ్లీ ప్రజల్లో పట్టుని పెంచుకునేందుకు ఎంపీ ఎన్నికలను కీలకంగా భావిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో అవలంబించాల్సిన వ్యూహాలపై హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం నుంచి సమీక్షల్ని నిర్వహిస్తోంది. కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మాజీ ఎంపీ, మాజీ మంత్రులు, ఇటీవల గెలిచిన లు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లతో పాటు జడ్పీ, పురపాలక ఛైర్‌పర్సన్లు, మేయర్‌లకు పిలుపొచ్చింది. ఇప్పటికే మాజీ ఎంపీ వినోద్‌కుమార్ తన అభ్యర్థిత్వం ఖరారనే విధంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీ ముఖ్య నేతలతోపాటు ఓడిపోయిన లతో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి సారించేలా ప్రోత్సహిస్తున్నారు. పెద్దపల్లి లోక్‌సభ స్థానం నుంచి ప్రస్తుతం వెంకటేశ్ నేత ఆ పార్టీ తరఫున ఎంపీగా ఉండగా.. రాబోయే ఎన్నికల్లో మాజీ కొప్పుల ఈశ్వర్ పేరును పార్టీ ముఖ్యులు ప్రస్తావిస్తున్నారనే చర్చ జరుగుతోంది. పెద్దపల్లి జిల్లాతో మంచి అనుబంధమున్న నేత అవడంతోపాటు ఇటీవల ఓటమి సానుభూతిగా మారుతుందనే ఉద్దేశంతో ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు మాజీ ఎంపీ బాల్క సుమన్‌కు కూడా అవకాశాలు కొట్టివేయలేమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. నిజామాబాద్ స్థానం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన కల్వకుంట్ల కవిత ఈసారి కూడా రంగంలోకి దిగుతారనే విశ్వాసంతో ఆ పార్టీ శ్రేణులున్నాయి. గత నెల చివరలో హైదరాబాద్‌లో నిర్వహించిన పార్టీ సమావేశానికి విచ్చేసిన హోంశాఖ అమిత్‌షా సిట్టింగ్‌లకు సీట్ల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు

# మేడారం జాతరలో నిరంతర విద్యుత్తు



మేడారం(తాడ్వాయి): వచ్చే నెల 21 నుంచి జరిగే సమ్మక్క, సారలమ్మ మహాజాతరలో నిరంతర విద్యుత్తు అందించనున్నట్లు ఎన్పీడీసీఎల్ డీ వరుణ్‌రెడ్డి పేర్కొన్నారు. సంస్థ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, సీజీఎం మోహన్‌రావు, ఎస్ఈ మల్సూర్, డీఈఈ నాగేశ్వర్‌రావుతో కలిసి గురువారం ఆయన మేడారంలో పర్యటించారు. కొత్తూరు, మేడారం 33/11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్లు, వివిధ రకాల ట్రాన్స్‌ఫార్మర్లు, నూతన లైన్లను పరిశీలించారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. లక్షల సంఖ్యలో వచ్చే భక్తులకు విద్యుత్తు వల్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతరలో విద్యుత్తు సమస్యలను అధిగమించేందుకు 230 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని, అవసరమయిన ప్రతి ప్రదేశానికి విద్యుత్తు తీగలు లాగుతున్నామని తెలిపారు. మేడారం సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్, పబ్లిక్ సంచాలకులు రవీందర్‌నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతర అధికారి డాక్టర్ ఆలెం అప్పయ్య అధ్యక్షతన ఉమ్మడి వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వైద్య అధికారుల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని, అధికారుల మధ్య సమన్వయం అవసరం సూచించారు. నోడల్ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ...ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్య అధికారుల సహాయ సహకారాలు ఉండాలని తెలిపారు. వివిధ జిల్లాలో పనిచేసే వైద్య అధికారులను జాతర సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్, పబ్లిక్ సంచాలకులను కోరారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య అధికారులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమణ, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ శిరీష్, డాక్టర్ అంబరీష్, ములుగు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల పేరిట వసూళ్లు!

# గ్యాస్ ఏజెన్సీల ముందు జనం బారులు



సిరిసిల్ల: గ్యాస్ రాయితీ పథకం అమలు తీరుపై జిల్లాలో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిబంధనలు పెట్టకపోయినా బయట జరుగుతున్న ప్రచారాన్ని నమ్మి వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఈకేవైసీ చేయించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం గడుపు విధించిందనే ప్రచారంతో ఏజెన్సీల ముందు జనం బారులు తీరుతున్నారు. ఈకేవైసీ అప్‌డేట్ కోసం సిరిసిల్ల పట్టణంలోని గ్యాస్ ఏజెన్సీల వద్ద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదనుగా భావించి జిల్లా కేంద్రంలోని కొన్ని ఏజెన్సీలు వినియోగదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నాయి. గ్యాస్ పైపు తీసుకుంటేనే ఈకేవైసీ చేస్తామని ముడి పెడుతున్నాయి. ఒక్కొక్కరి నుంచి రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేస్తున్నాయి. గ్యాస్ రాయితీ ఎక్కడ పోతుందోననే భయంతో వినియోగదారులు ఏజెన్సీ నిర్వాహకులు అడిగినంత ముట్టజెప్పుతున్నారు. గత కొన్ని రోజులుగా ఈ దందా కొనసాగుతోంది. గ్యాస్ లీకైతే ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో నాణ్యమైన గ్యాస్ పైపు అవసరం ఉంటుంది. ప్రతి మూడు, అయిదేళ్లకోసారి మార్చుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు సూచిస్తున్నారు. కొత్త పైపు వాడితే ఎలాంటి ప్రమాదం ఉండదని చెబుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు. లేకుంటే ఈకేవైసీ చేసేందుకు ముందుకు రావడం లేదు. గట్టిగా ప్రశ్నించిన వారికి మాత్రం ఈకేవైసీ చేసి పంపిస్తున్నారు. ఇదిలా ఉండగా మెకానిక్ ద్వారా తనిఖీ పేరిట గృహ వినియోగదారుల నుంచి రూ.200 వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే తనిఖీలు చేయకుండానే వెళ్లిపోతున్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఏజెన్సీ వారు ఉజ్వల కనెక్షన్లకు మాత్రమే ఈకేవైసీ చేస్తే మరో ఏజెన్సీ వారు అన్ని కనెక్షన్లకు చేస్తున్నారు. ఏజెన్సీల పని తీరుపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి



ఆసిఫాబాద్ : ఓటరు జాబితా సవరణ కార్యక్రమం -2024ను పకడ్బందీ గా నిర్వహించాలని కలెక్టర్ బొరడే హే మంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేం ద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలోఆసిఫాబాద్, కాగజ్ న గర్ ఆర్డీవోలు కదం సురేశ్, కాస బోయిన సు రేశ్‌లతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సవరణ కార్యక్రమాన్ని అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల కో సం సిర్పూర్ నియోజకవర్గ పరిధిలో 27, ఆ సిఫాబాద్ నియోజకవర్గ పరిధిలో 52 సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనెల 20, 21వ తేదీల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చె ప్పారు. ఎన్నికల విభాగం అధికారులు, రా జకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ బొరడే హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో సాంఘిక సంక్షేమ గురుకులాల అధికారులతో కలిసి ప్రవేశ పరీక్ష సంబంధిత వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 11న నిర్వహించే ఈ ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు హెల్ప్ లైన్ నంబర్ 1800 425 45678లో సంప్రదించాలని కోరారు. సాంఘిక సంక్షేమ గురుకులాల ఆర్సీవో స్వరూపారాణి, డీసీవో బాలరాజు, ప్రిన్సిపాళ్లు సంధ్యారాణి, జ్యోతి, శ్రీనాథ్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్యం మరింత మెరుగు

మహబూబాబాద్, :రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితి రూ. పది లక్షలకు పెంపు లక్షలాది మంది నిరుపేదలకు మరింత మెరుగైన వైద్య సేవలకు తోడ్పడనుంది. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఒక కుటుంబానికి రూ.5 లక్షల వరకు చెల్లిస్తూ వచ్చింది. ఇటీవల ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయోజనం విలువను పెంచింది. ఈ పెంపు వల్ల జిల్లాలో 2.60 లక్షల ఆహార భద్రతా కార్డులు కలిగిన కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం వర్తించే ఆసుపత్రులతోపాటు మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఎనిమిది ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందొచ్చు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అంటే ఒక ప్రత్యేకమైన సమాజ ఆరోగ్య బీమా పథకం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకంలో 1672 విభాగాల్లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు.

### అతి తక్కువ ధరకే 5జీ ఫోన్..

# ఫ్లిప్ కార్ట్‌లో అదిరే ఆఫర్..

ఇటీవల కాలంలో 5జీ స్మార్ట్ ఫోన్లకు డిమాండ్ పెరుగుతోంది. ఎయిర్ టెల్, జియో వంటి టెలికాం సంస్థలు అన్ని నగరాల్లో 5జీ సేవలను అందుబాటులోకి తేవడంతో అందరూ 5జీ ఫోన్లను కావాలనుకుంటున్నారు. అయితే 5జీ ఫోన్ల రేటు కాస్త ఎక్కువగానే ఉంటున్నాయి. దీంతో తక్కువ ధరలో దొరికే స్మార్ట్ ఫోన్ల కోసం వినియోగదారులు వెతుకుతున్నారు. మీరు కూడా అలాంటి ఫోన్ల కోసమే ఎదురుచూస్తుంటే మీ వెతుకులాటకు ఇక ఫుల్ స్టాప్ పెట్టేయొచ్చు. శామ్సంగ్ గెలాక్సీ నుంచి ఓ 5జీ ఫోన్ అనువైన ధరలో అందుబాటులో ఉంది. పైగా దానిపై పలు ఆఫర్లు కూడా ఉన్నాయి. ఆ స్మార్ట్ ఫోన్ మోడల్ పేరు శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 5జీ. ఈ శామ్సంగ్ 5జీ స్మార్ట్ ఫోన్ కు సంబంధించిన స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, అందుబాటులో ఉన్న డిస్కౌంట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 5జీ ఫోన్ అత్యల్ప ధరకు అందుబాటులో ఉంది. ఇది అధిక ధర కలిగిన శామ్సంగ్ గెలాక్సీ ఎం14 5జీలో ఉన్న అవే ఫీచర్లు ఉంటాయి. అయితే దీనికి దానికి ఉన్న ఒకే ఒక్క తేడా కెమెరా. ఎం సిరీస్ లో అధిక రిజల్యూషన్ ఉన్న కెమెరా ఉంటుంది. కాగా ఎఫ్14 5జీ ఫోన్ పై ప్రముఖ ఈ కామర్స్ సైట్ ఫ్లిప్‌కార్ట్ లో ప్రత్యేక ఆఫర్ లభిస్తోంది. ఫ్లిప్ కార్ట్ ఇయర్ ఎండ్ సేల్ లో భాగంగా ఈ శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 ను రూ. 11,490కి కొనుగోలు చేయొచ్చు. అంతేకాక కొన్ని బ్యాంక్ ఆఫర్‌లు ఉన్నాయి. అవన్నీ కలిపితే దీనిని కేవలం రూ. 10,000కే కొనుగోలు చేయొచ్చు. శామ్సంగ్ గెలాక్సీ ఎఫ్14 5జీ ఫోన్ ధర రూ. 11,490గా ఉంది. వాస్తవానికి ఈ ఫోన్ ప్రారంభ ధర రూ. 12,990గా ఉండింది. అంటే వినియోగదారులు దీనిపై ఫ్లాట్ రూ. 1,500 డిస్కౌంట్ లభిస్తోంది. దీనికి అదనంగా కొన్ని బ్యాంకు కార్డులపై అదనంగా 10శాతం తగ్గింపు కూడా లభిస్తుంది. ఈ




ఆఫర్ కూడా కలుపుకుంటే ఇంకా తగ్గుతుంది. మీరు కనుక 5జీ స్మార్ట్ ఫోన్ తక్కువ ధరకే కావాలనుకుంటే మాత్రం ఇదే బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. ఇది మీ అంచనాలకు అనుగుణంగా ఉంటుంది. దీనిలో సైడ్-మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ కూడా ఉంటుంది. అలాగే దీనిలో అధిక సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఉంటుంది. 6,000ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. దీని కెమెరా పనితీరు కూడా చాలా బాగుంటుంది. వినియోగదారులు రిటైల్ బాక్స్‌లో ఛార్జర్‌ను పొందలేరు. ప్రజలు పాత ఛార్జర్‌పై అదనపు ఖర్చు చేయకుండా ఉండేందుకు దాన్ని ఉపయోగించడాన్ని పరిగణించవచ్చు. 6జీబీ ర్యామ్, 128జీబీ ఇంటర్నల్ మెమరీతో వస్తుంది. వెనుకవైపు కెమెరా ట్యూయల్ కెమెరా సెటప్ ఉంటుంది. 50ఎంపీ ప్రధాన కెమెరాతో పాటు, 2ఎంపీ కెమెరా ఉంటుంది. ముందు వైపు 13ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంటుంది. ఎక్సినోస్ 1330, ఆక్టా కోర్ ప్రాసెసర్ ఆధారంగా పనిచేస్తుంది.

### చలికాలంలో ఇవి తింటున్నారా..?

# అద్భుతమైన ప్రయోజనం


చలికాలంలో ప్రజలు ఆకుకూరలను వేడి వేడిగా వండుకుని తినడానికి ఇష్టపడతారు. ఉత్తర భారతదేశంలో అన్నం శనగపప్పుతో తింటారు. అలాగే కొన్ని చోట్ల పచ్చిమిర్చి, మిల్లెట్ రోటీని తింటారు. ఇది రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా చలికాలంలో శరీర అవసరాలను తీర్చే అనేక గుణాలు, పోషకాలు శనగపప్పులో ఉన్నాయి. పప్పుకూరలు తినడం ద్వారా మన శరీరం లోపలి నుండి వెచ్చగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి మనలను కాపాడుతుంది. అంతే కాకుండా శనగలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్, విటమిన్ సి, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.ఆకుకూరలు తినడం వల్ల ఏయే వ్యాధులు నయమవుతాయో తెలుసుకుందాం.పీచు, ప్రొటీన్లు పచ్చిమిర్చిలో సమృద్ధిగా లభిస్తాయి. ఇది మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. పచ్చిమిర్చిలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది పేగు కార్యకలాపాలను నిర్వహించడంలో, మలబద్ధకం సమస్యను తగ్గిం చడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా పచ్చిమిర్చిలో ప్రొటీన్లు కూడా పుష్కలంగా లభించడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారం మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.ఆకుకూరల్లో విటమిన్ సి అనే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేసే యాంటీ ఆక్సిడెంట్లు. విటమిన్ సి చాలా ముఖ్యమైన పోషకం. ఇది మన రోగనిరోధక



శక్తిని పెంచుతుంది. శరీరం అంటువ్యాధులు, వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు శరీరం రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి కూడా పని చేస్తాయి.ఐరన్, ఫోలిక్ యాసిడ్ అనే రెండు ముఖ్యమైన పోషకాలు శనగపప్పులో ఉంటాయి. ఇవి రక్తహీనత వంటి రక్త సంబంధిత వ్యాధులను నివారిస్తాయి. ఇనుము మన శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం, ఇది హిమోగ్లోబిన్ తయారు చేయడంలో సహాయపడుతుంది. హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాలలో కనిపిస్తుంది. శరీరంలోని అన్ని కణజాలాలకు ఆక్సిజన్‌ను అందిస్తుంది. ఐరన్ లోపం వల్ల రక్తహీనత వస్తుంది.

### ట్రెండీ ఫీచర్లతో పవర్‌ఫుల్

# స్మార్ట్‌వాచ్.. ధర ఎంతంటే..




ఇటీవల కాలంలో స్మార్ట్ వాచ్ ఒక ట్రెండీ గ్యాడ్జెట్ గా మారిపోయింది. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ స్మార్ట్ వాచ్ లను వినియోగిస్తున్నారు. ముఖ్యంగా అందులో ఉంటున్న ఫిట్ నెస్, హెల్త్ ఫీచర్లు బాగా ఉపయుక్తంగా మారుతున్నాయి. ఈ క్రమంలో అనేక కంపెనీలు స్మార్ట్ వాచ్ లను లాంచ్ చేస్తున్నాయి. వాటిల్లో హెూం బ్రాండ్లతో పాటు అనేక ఇంటర్నేషనల్ బ్రాండ్లు కూడా ఉంటున్నప్పటికీ.. ఫ్రోమేట్ ఎక్స్ వాచ్ బీ2 అనే స్మార్ట్ చాలా కొత్తగా కనిపిస్తోంది. ఇటీవలే లాంచ్ అయిన ఈ కొత్త స్మార్ట్ వాచ్ 2.01 అంగుళాల డిస్ప్లేతో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ స్మార్ట్ వాచ్ రూ. 2,499గా ఉంది. ఇంత ధర దీనికి పెట్టొచ్చా? దీనిలోని ప్లస్ లు ఏంటి? మైనలు ఏంటి? ఫీచర్లు ఎలా ఉన్నాయి? తెలుసుకుందాం రండి.. స్మార్ట్ వాచ్ బ్లూ, బ్లాక్ గ్రాఫైట్ రంగుల్లో అందుబాటులో ఉంది. ఇది సొగసైన, స్లిమ్‌గా డిజైన్ ను కలిగి ఉంది. ఇది చాలా లైట్ వెయిట్లో మాత్రమే ఉంటుంది. స్ట్రాప్ మృదువుగా, ఏ మణికట్టుకు సరిపోయేంత పెద్దదిగా ఉంటుంది. ఇది 2.01-అంగుళాల టీఎఫ్టీ డిస్ప్లేతో వస్తుంది. ఇది 240%శ%296 రిజల్యూషన్, 500 నిట్స్ గరిష్ట ప్రకాశాన్ని కలిగి ఉంది. డిస్‌ప్లే తగినంత ప్రకాశవంతంగా ఉంటుంది. బహిరంగ వినియోగానికి కూడా అనుకూలంగా ఉంటుంది. సన్నని బెజెల్స్ ఉన్నాయి. ఈ వాచ్లో వ్యక్తుల ప్రతి కార్యాచరణను ట్రాక్ చేయడానికి 123o విభిన్న స్పోర్ట్స్ మోడ్‌లను కలిగి ఉంటుంది. స్మార్ట్ వాచ్ ఎక్కువగా కచ్చితమైన కొలమానాలను అందిస్తుంది. ఇది హార్ట్ రేట్ సెన్సార్, పెడోమీటర్ సెన్సార్, బ్లడ్ ఆక్సిజన్ లెవెల్ సెన్సార్, స్లీప్ ట్రాకర్ వంటి హెల్త్ సెన్సార్‌లను కలిగి ఉంటుంది. స్లీప్ ట్రాకర్ నిద్ర నాణ్యత, డీప్ స్లీప్ రేషియో, వేక్-అప్‌ల సంఖ్య వంటి తగినంత వివరాలను అందిస్తుంది. అయితే రక్తపోటును పర్యవేక్షించడానికి మెడికల్-గ్రేడ్ పరికరాలను ఉపయోగించడం ఎల్లప్పుడూ మంచిదని గుర్తుంచుకోవాలి. ఈ ఫ్రోమేట్ ఎక్స్ వాచ్ బీ2 ఐపీ67 రేటింగ్ తో వస్తుంది. నీరు, ధూళిని తట్టుకోగలగుతుంది. ఈ స్మార్ట్ వాచ్ 200 కంటే ఎక్కువ వాచ్ ఫేస్‌లను కలిగి ఉంటుంది. కాబట్టి వినియోగదారులు వారి మానసిక స్థితి, వస్త్రధారణకు సరిపోయేలా ప్రతిరోజూ కొత్త వాచ్ ఫేస్‌ను సులభంగా కనుగొనవచ్చు. ఇది మృదువైన నావిగేషన్ కోసం పూర్తిగా ఫంక్షనల్ తిరిగే క్రౌన్ ను కలిగి ఉంటుంది. అలాగే, ఇన్‌బిల్ట్ మైక్, స్పీకర్ మంచి కాలింగ్ అనుభవాన్ని అందిస్తాయి. బ్లూటూత్ 5.2 సాంకేతికత స్మార్ట్‌వాచ్ జత చేయడం సాఫీగా చేస్తుంది. అన్ని బాహ్య పరికరాలతో మంచి కనెక్టివిటీని అందిస్తుంది. ఇది చాలా మంచి బ్యాటరీని కలిగి ఉంది. మితమైన వినియోగంతో 3-4 రోజులు సులభంగా ఉపయోగించవచ్చు. అయితే, ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండే డిస్‌ప్లే ఫీచర్ దీనిలో లేదు.


# త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం..!

దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు ఏడాది కాలంగా మారకుండా స్థిరంగా కొనసాగుతోన్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా.. దేశీయంగా మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. దీంతో పెట్రోలియం కంపెనీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. కానీ సామాన్యుడి భారం కొనసాగుతోంది. అందుకే తగ్గిన ధరల ప్రయోజనం వినియోగదారులకు అందించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తగ్గిన ముడి చమురు ధర కారణంగా పెట్రోల్‌పై లీటరుకు రూ.17, డీజిల్‌పై లీటరుకు ?3-4 లాభాన్ని పొందుతున్నాయి. నివేదిక ప్రకారం, చమురు మంత్రిత్వ శాఖ ఇప్పటికేముడి, రిటైల్ ధరల పరిస్థితులపై చర్చించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలుఇప్పుడు లాభాలను ఆర్జిస్తున్నందున, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించడానికి ప్రభుత్వం ఈ విషయంపై చర్చలు ప్రారంభించిందని నివేదిక పేర్కొంది.ప్రస్తుత ముడి చమురు ధరల పరిస్థితిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, చమురు మంత్రిత్వ శాఖ చర్చిస్తున్నాయి. గత మూడు త్రైమాసికాల్లో బలమైన లాభాల కారణంగా,మొత్తం నష్టాలు తగ్గాయి.అనే మూడు ఉమ్మడి లాభం గత



త్రైమాసికంలో రూ.28,000 కోట్లుగా ఉందని నివేదిక పేర్కొంది. అండర్ రికవరీ ముగిసినందున, వినియోగదారులు కూడా ప్రయోజనాలను పొందాలని ప్రభుత్వం భావిస్తోంది.ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరల తగ్గినట్లయితే దేశంలో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది.భారత్ ముడి చమురుపై ఆధారపడిన దేశంగా ఉంది. భారత ప్రభుత్వం ప్రత్యమ్నా యలపై దృష్టి సారిస్తున్నప్పటికీ చమురు దిగుమతి మాత్రం తగ్గడం లేదు.

# పదేళ్లు మదుపు చేస్తేనే లాభాలు



భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటోంది. కంపెనీల ఆదాయాలు బలంగా కొనసాగుతూనే ఉన్నాయి. మార్కెట్‌కు ఇవి మూలాధారాలు. అందుకే, ప్రస్తుతం సూచీల్లో వృద్ధి కనిపిస్తోంది. ఈక్విటీల్లోకి దేశీయ పెట్టుబడిదారుల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. వీటికి అంతర్జాతీయ పెట్టుబడులూ కలుస్తున్నాయి. రాబోయే కాలంలో కొంత అస్థిరత కనిపించే అవకాశాలను తోసిపుచ్చలేం. కానీ, ఇది అంత ప్రతికూల ప్రభావాన్ని చూపకపోవచ్చు. మార్కెట్‌లో ఎప్పుడు పెట్టుబడి పెడుతున్నామన్నది ముఖ్యం కాదు. ఎంత సమయం కొనసాగుతున్నామన్నదే ఎప్పుడూ విజయాన్ని అందిస్తుంది. మార్కెట్ ఎప్పుడూ కొన్ని దశల్లో ఉంటుంది. పతనం, వృద్ధి అనేది ఇక్కడ సర్వసాధారణం. కనీసం 5 ఏళ్లకు మించి పెట్టుబడులు కొనసాగించాలి. 10 ఏళ్ల దీర్ఘకాలానికి మదుపు చేసినప్పుడే మంచి లాభాలు ఆర్జించేందుకు అవకాశాలు అధికంగా ఉంటాయన్న సంగతిని మదుపరులు గుర్తుంచుకోవాలి. భారతీయ ఆర్థిక వ్యవస్థ బలమైన మూలాల్ని మర్చిపోవద్దు. దీర్ఘకాలిక పెట్టుబడుల్లో ఈక్విటీలు ఎప్పుడూ ప్రత్యేకమే. పెట్టుబడిదారులు స్వల్పకాలిక లాభాల కోసం చూడకుండా, సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగినప్పుడే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ఎప్పుడూ భౌగోళిక, ఆర్థిక అస్థిరతలు ప్రమాదంగానే ఉంటాయి. స్థానికంగా మాత్రమే ప్రభావం చూపే అంశాలకు మార్కెట్లు పెద్దగా స్పందించవు. వీటి విషయంలో అప్రమత్తంగా వ్యవహ రించాలి. కొన్ని పరిస్థితుల్లో సూచీల్లో దిద్దుబాటు కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు పెట్టుబడి అవకాశాన్ని మార్కెట్ ఇచ్చిందని గమనించాలి. దీర్ఘకాలంలో సంపదను సృష్టించేందుకు మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులు ఒక మంచి మార్గమని మదుపరులు విశ్వసిస్తున్నారు.

### పరగడుపున తేనెలో నానబెట్టిన వెల్లుల్లి తింటే

# శరీరంలో ఏమి జరుగుతుందో తెలుసా?



ఈ మధ్య కాలంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవటానికి ఇంటిలో సహజసిద్ధంగా దొరికే పదార్థాలను ఉపయోగించవచ్చు. ముఖ్యంగా ఈ సీజన్ లో వచ్చే సమస్యలను తగ్గించటానికి తేనె, వెల్లుల్లి చాలా అద్భుతంగా పనిచేస్తాయి. వెల్లుల్లి, తేనె రెండు మన ఆరోగ్యానికి ఎంతో మేలును చేస్తాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. అదే వెల్లుల్లి, తేనె కలిపి తీసుకుంటే ఊహించని ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. వెల్లుల్లి, తేనె మిశ్రమం ఎలా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని ఏ సమయంలో తీసుకుంటే మంచిదో చూద్దాం. ఉదయం పరగడుపున తీసుకుంటే మంచిది. అయితే గ్యాస్ సమస్య ఉన్నవారు పరగడుపున అసలు తీసుకోకూడదు. గ్యాస్ సమస్య ఉన్నవారు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అయ్యిన అరగంట తర్వాత తీసుకోవచ్చు. వెల్లుల్లి, తేనె రెండూ పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. దీని వల్ల మన శరీరం ఎలాంటి వ్యాధినైనా తట్టుకోగలిగే విధంగా రూపు దిద్దుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ప్రధానంగా బాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు దరి చేరవు. వెల్లుల్లి, తేనె మిశ్రమం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది.రక్త నాళాల్లో రక్తం గడ్డ కట్టకుండా చూస్తుంది.పేరుకుపోయే కొవ్వును కూడా తొలగిస్తుంది. దీంతో వివిధ రకాల గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కూడా వెల్లుల్లి, తేనె మిశ్రమంలో ఉన్నాయి. దీంతో ఇది శరీరంలో ఏర్పడే నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. జీర్ణాశయ సంబంధ సమస్యలు దూరమవుతాయి.డయేరియా, అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను నయం చేసుకోవచ్చు.పెద్ద పేగులో ఏర్పడే ఇన్‌ఫెక్షన్లకు అడ్డుకట్ట వేయవచ్చు. జలుబు, ఫ్లూ జ్వరం, సైనస్ వంటి అనారోగ్యాలను నయం చేసుకోవచ్చు. ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. దెబ్బలు, కాలిన గాయాలు, పుండ్లు వంటివి వెంటనే తగ్గిపోతాయి.శ్వాస కోశ సమస్యలతో బాధ పడుతున్న వారికి ఉపశమనం లభిస్తుంది.


# ఎండు ద్రాక్ష నమ్మలేని నిజాలు..

మన శరీరంలో రక్తం తగ్గినప్పుడు కొందరు ద్రాక్ష రసాన్ని తాగమని చెబుతూ ఉంటారు. అయితే అన్నిసార్లు ద్రాక్ష రసాన్ని తీసుకోవడం లేదా అన్ని వేళల్లో తీసుకోవడం కొంతమందికి కుదరకపోవచ్చు.. మరికొందరికి ద్రాక్ష రసం కూడా పడదు.. అలాంటి వాళ్ళు ఎండు ద్రాక్ష తినడానికి మొగ్గు చూపుతారు. నిజానికి ఎండు ద్రాక్షల్లో మన ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. అయితే వాటిని ఎలా తీసుకోవాలి. రోజుకి ఎంత మోతాదులో తీసుకోవాలి. ప్రతిరోజు ఎండు ద్రాక్ష తీసుకోవడం వల్ల మన శరీరంలో ఎటువంటి మార్పులు జరుగుతాయి అని పూర్తి వివరాలు చూద్దాం.. ఎండు ద్రాక్షాలు ఒక బెస్ట్ ఆంటీ ఆక్సిడెంట్ గా పని చేస్తాయి. ఇంకా ఈ ఎండు ద్రాక్షాలను పరిమితంగా తింటే ఫ్యాట్ కొలెస్ట్రాల వంటి సమస్యలు కూడా దరిచెరవు. ఎండు ద్రాక్షాలు అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఎండు ద్రాక్షాలు ఐరన్ పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అంతేకాదు ఎండు ద్రాక్షాలు నేచురల్ షుగర్స్ అత్యద్భుతంగా ఉన్నాయి. ఎండు ద్రాక్షలో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో గోల్డెన్ కలర్ వి గ్రీన్ కలర్ వి అలాగే బ్లాక్ కలర్ వి ఇలా దొరుకుతూ ఉంటాయి. మీరు ఏది తీసుకున్నా పోషకాలు ఒకేలా ఉంటాయి. ఈ ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల కార్బోహైడ్రేట్లు నాచురల్ షుగర్లతో ఎండు ద్రాక్షాలో నిండు ఉంటాయి. కాబట్టి ప్రతిరోజు కొన్ని ఎండు ద్రాక్షాలు తినడం వల్ల మన శరీరానికి కావాల్సినంత శక్తి అందుతుంది. అంటే ఇన్స్టెంట్గా శక్తి వస్తుంది. ఇక బరువు తగ్గాలి అనుకునే వారికి ఎండు ద్రాక్షాలు మంచి ఆప్షన్ ఇవి ప్రతిరోజు తింటే బరువు తగ్గుతారు. కాబట్టి మీరు బరువు తగ్గడానికి ఏమైనా డైటింగ్ చేస్తుంటే మీ డైకిషన్ లేదా మీ డాక్టర్ సలహా మేరకు



ఎండు ద్రాక్ష కూడా మీ డైట్ లో చేర్చండి. ఎండు ద్రాక్షాలు వంటల్లో వాడుతూ ఉంటారు. కొంతమంది నేరుగా తింటూ ఉంటారు. వీటికంటే కూడా నీటిలో నానబెట్టి తినడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు పొందుకోవచ్చు. నీటిలో నానబెట్టిన ఎండు ద్రాక్షాలు తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. దీనికి ఏం చేయాలి అంటే ఒక ఎనిమిది నుండి 10 ఎండుద్రాక్షలను శుభ్రంగా వాష్ చేసి ఒక గ్లాసు గాని ఒక చిన్న గిన్నెలో గాని వేసి నీళ్లు పోసి నాన్ననివ్వండి. వీటిని ఉదయం మిక్సీలో వేసి గ్రైండ్ చేసుకుని పాలలో కలుపుకుని తాగొచ్చు. లేదా నమిలి తినడం వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. అలా నమిలి తిన్న తర్వాత ఈ నీటిని పడబోయకండి. పరగడుపున ఈ నీటిని తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందుకుంటారు. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల బ్యాక్టీరియా మరియు ఇతర ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. ఎండుద్రాక్షలో క్యాల్షియం మరియు మైక్రో న్యూట్రిషన్లు అధికంగా ఉంటాయి.

## మిల్లెట్స్ ఎవరైనా తినొచ్చా? ఈ విషయాలు తెలుసుకోండి!



సాధారణంగా ప్రతి మనిషికి రోజుకి 38 గ్రాముల ఫైబర్ కావాలి. సిరిధాన్యాలు లేదా మిల్లెట్స్.. ఎక్కువ ఫైబర్ కలిగి ఉండే ఫుడ్స్. అందుకే మిల్లెట్స్ తింటే రోజుకు అవసరమయ్యే ఫైబర్ లభిస్తుంది. అలాగే వీటిలో ఐరన్, క్యాల్షియం, పొటాషియం, జింక్, మెగ్నీషియం, సెలీనియం, సోడియం వంటి ఖనిజాలతో పాటు 12 శాతం ప్రోటీన్ కూడా ఉంటుంది. ఒక కప్పు సిరి ధాన్యాల నుంచి రోజుకు అవసరమైన మాంగనీస్ 33%, ట్రిప్టోఫాన్ 32%, మెగ్నీషియం 27%, ఫాస్ఫరస్ 24% లభిస్తాయి. వరి, గోధుమల కన్నా ఎన్నో రెట్లు అధికమైన పోషక విలువలు వీటిలో ఉంటాయి. మిల్లెట్స్..కొద్దికొద్దిగా చిన్న మొత్తాలలో గ్లూకోజ్‌ని రక్తంలోకి వదులుతాయి. అంతేకాకుండా కొన్ని రకాల చర్మ రోగాలకు, కిడ్నీ సమస్యలకు, బీపీ, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఆస్తమాను నివారించడంలో కూడా దోహదపడుతాయి. కాబట్టి వీటిని ఎవరైనా తినొచ్చు. సాధారణంగా ఇవి పడకపోవడం అంటూ ఉండదు. రెగ్యులర్‌గా తినే అన్నం నుంచి వీటికి మారడం వల్ల కొంతమందికి జీర్ణం అవ్వడం కష్టం గా ఉండొచ్చు. డయేరియా ఉన్న వారికి ఒక్కోసారి పడకపోవచ్చు. స్కిన్ ఎలర్జీస్ ఉన్నవారికి కూడా కొన్నిసార్లు ఇవి పడకపోవచ్చు. అలాంటి వాళ్లు రెండు రోజులకొకసారి, వారానికొకసారో తినడం మంచిది. పేగుల్లో సమస్యలు ఉన్నవారికి ఆహారాన్ని శోషించుకునే రేటు తక్కువగా ఉంటుంది. అలాంటివాళ్లు డాక్టర్ల సలహా మేరకు వీటిని తీసుకోవాలి. రెండు సంవత్సరాలలోపు పిల్లలకు అరుగుదల తక్కువగా ఉంటుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**